Reg. No. 1118.

Founder : K NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.

Editor : S. SAMBHU PRASAD.

Vol. 29. ★ ANDHRA PATRIKA, MADRAS, TUESDAY, 26-1-43 ★ No. 263

వరోనెజును రష్యనులు పూర్తిగా ఆక్రమించిరి

'చలామణి' తగ్గించాలి

ప్రభుత్వ ఉపేక్షవల్ల కలిగే అనర్థాలు

ప్రొ. వకీలుగారి హెచ్చరిక

బొంబయి, జనవరి 25:—

దేశంలో వ్యాప్తియందున్న నోట్లు విస్తారంగా పెరిగిపోవుటవలన గలుగుచున్న అనర్థములను తొలగించుటకొరకు, వంటనే ప్రభుత్వమువారవసరమగు చర్యలను వైకొనవలసియున్నదని బొంబయి విశ్వవిద్యాలయమున అర్థశాస్త్రపండితులగు ప్రొ. సి. ఎన్. వకీల్‌గారు నేడు ఉపన్యసిస్తూ హెచ్చరించారు. "సంగ్రామవ్యయము - చలామణి వ్యాప్తి" అనే విషయమునుగురించి ఏర్పరుపబడిన మూడు ఉపన్యాసాలలో ఇది మొదటిది. సర్ విఠల్ చందావర్కరుగారి సమక్షమున కథ్యక్షత వహించారు.

ఎక్కువ చలామణి వ్యాప్తిలోవుంది

వకీలుగారి యుపన్యాసమున మొదట, దేశంలో కొనవలసినదానికంటె ఎక్కువ నోట్లు వ్యాప్తిలో నుండుటంవలన గలిగే అనర్థాలను, ఉపద్రవాలను వివరించి, బ్రిటిష్ ప్రభుత్వము, ఆ యనర్థాలను నివారించుట కిదివరకే సకాలంలో దీసుకొనినచర్యల నుదహరించిరి. భారత ప్రభుత్వంవారుమాత్రం ఇంకనూ ఇట్టిచర్యలు గైకొనకుండుట శోచనీయం.

అమెరికాలో ధరలు పెరగలేదు

బ్రిటను అమెరికాలు సంగ్రామము కొరకు, భారతదేశముకంటె అనేక కోట్లు సొమ్ము వెచ్చించుచున్నది. అయినా ఆ దేశములలో వస్తువుల ధరలు ఎక్కువ పెరుగలేదు. అమెరికాలో ధరలు ఇదివరకటివలెనేయున్నవి. బ్రిటనులో మాత్రము నూరునుండి నూటఇరువదికి పెరిగినవి ఇండియాలో నూటినుండి 225 వరకు పెరిగినవి.

1939 ఆగస్టులో రు 179 కోట్ల చలామణి వ్యాప్తియుండుండెను. అది ఇపుడు రు 600 కోట్లకు పెరిగినది. ఈ దేశములో పదార్థముల ఉత్పత్తిగూడ, ఆ దేశీతిని హెచ్చినదని రెవరును చెప్పజాలరు. వస్తువుల ధరలు ఇంకనూ పెరుగుచలుగుచునే యున్నవి. రూపాయి విలువతగ్గినది. ప్రభుత్వమువారివిధాన మిటులనే సాగునెడల రూపాయివిలువ ఇంకను తగ్గుట నిశ్చయము. అధికముగ చలామణి వ్యాప్తియుండుటవలన వర్తకులను, బొంబాయివంటి నగరములలో ప్రజలను గూడ ఆహారపదార్థములను విస్తారముగకొని దాచుకొనుచున్నారు.

దీనికితోడు ప్రభుత్వంవారుగూడ స్వయముగ బజారులోనికివచ్చి ప్రతిదినము షుమారు కోటిరూపాయల విలువగల సరకులను కొనుచున్నారు. ఈవిధముగ ప్రాతఆదాయములు మాత్రమేగల ప్రజలతో ప్రభుత్వము పోటీచేయుట వలనగూడ వస్తువుల ధరలు పెరుగుచున్నవి.

కొన్ని సూచనలు

బ్రిటిషు ప్రభుత్వము తరపున, భారత ప్రభుత్వమువారీదేశమున ఋణము గావించవలెననినా, ధనికులపై పన్నులను హెచ్చించవలెననినా, ధరలను నిర్ణయించి వానిని కఠినముగ అమలుజరుపవలెననినా, ప్రభుత్వమువారు, ప్రజాసహకారాభిమానములను పొందుట అవసరం. ప్రస్తుత రాజకీయ ప్రతిష్టంభన అట్టి సహకారాన్ని దుస్సాధ్యం చేస్తున్నదని ప్రభుత్వమువారు భావించుచున్నయెడల, ఆప్రతిష్టంభనను తొలగించుటకు ఏ విధమగు ఆలస్యమును గావింపరాదు. అని వకీలుగారు హెచ్చరించిరి.

బొంబాయి మార్కెట్ల మూత

బొంబాయి, జనవరి 25:—

నేడు బొంబాయిలో అన్ని మార్కెట్లలోను దుకాణదారులు తమదుకాణములను తెరువరు. అన్ని మార్కెట్లను మూయబడును.

భారత ఆహారసమస్య- ఇండియాప్రభుత్వవిధానం

గోధుమల దిగుమతులకై ఏర్పాటులు

ప్రభుత్వంవారే ధాన్యంకొనుగోలు విక్రయం జరిపెదరు

ఎన్. ఆర్. సర్కారుగారి ప్రకటన

ఢిల్లీ, జనవరి 25:—

రాజప్రతినిధి కార్యసంఘములో ఆహారపదార్థముల శాఖాసభ్యుడుగానున్న ఎన్. ఆర్. సర్కారుగారు నేడు సాయంకాలమున ఢిల్లీలో విలేఖరులసభలో నుపన్యసిస్తూ యిటుల నొక ప్రకటన చేసిరి.

గోదుమల దిగుమతి

"దేశములో యిపుడు గోధుమలు చాల తక్కువగా నుండుటవలన చాల రాష్ట్రములలో ప్రజలకు గోధుమలు దొరుకుటలేదు. వారు చాల కష్టపడుతున్నారు. గనుక ఫిబ్రవరి, మార్చి, యేప్రిలునెలలలో విదేశములనుండి గోధుమలను యిండియాకు విస్తారముగా తెప్పించుటకు యిండియా దొరతనమువా రేర్పాటుచేసిరి.

నిరుడు విదేశములనుండి తెప్పించబడిన గోధుమల నన్నిటిని దేశరక్షక దళములకు మాత్రమే సప్లయి చేసిరి. ఇపుడిటుల చెయ్యరు.

ధరల పరిశీలనరద్దు

గోధుమలమీద ధరల పరిశీలన తొలగించబడెనని గూడ నేడే యిండియా దొరతనమువారు ప్రకటించిరి. ఇటుల చేయుట వలన గోధుమలు విస్తారముగా పండునట్టి ప్రాంతములలోని రైతులు గోధుమలను చాల హెచ్చుగా పండించుటకు వారికి ప్రోత్సాహము కలుగునని దొరతనమువారు తలచుచున్నారు. దేశములో ఆహారపదార్థముల స్థితిగతులను ప్రజల కందరికిని స్పష్టముగా తెలుపుటకు మాశాఖవారు త్వరలోనే దేశమందంతటను కొప్పప్రచారమును జరిపెదరు.

స్టాకులు

స్వార్థపరత్వమువలన ఆహార పదార్థములను మిక్కిలి హెచ్చుధరలకు అమ్మవలెనను దురుద్దేశముతో వాటిని నిలువ చేస్తున్నవారిపైని చాలా కఠినమైన చర్యలు జరుపబడును. వీరిని శిక్షించుటకు ముందు వీరు నిలువచేసిన సరుకులన్నిటిని దొరతనమువారు వశపరుచుకొందురు. వారికెట్టి పరిహారమును యియ్యకుండుటకు దొరతనమువారు నిశ్చయించిరి. ఈ విషయము ముందుగానే అందరికిని తెలియజేయబడును.

రేషనింగు

దేశమందంతటను ప్రజలందరికిని అన్ని పదార్థములకును రేషనింగుపద్ధతి నేర్పరుచుటలో చాలాయిబ్బందులున్నవి. పట్టణములలోను, ఫ్యాక్టరీలున్న ప్రాంతములలోను రేషనింగుపద్ధతి నేర్పరుచుట అసాధ్యము కాదు. ఇందుకు ముందుగా జరుగవలసిన యేర్పాటులన్నిటిని వెంటనే జరుపవలెనని ఇండియా దొరతనమువారు రాష్ట్రీయ దొరతనములకన్నిటికిని యిదివరకే వ్రాసియున్నారు. ఇది తప్పని సరియని నిశ్చయించబడిన వెంటనే ప్రతి రాష్ట్రములోను అనవసరమైన ఆలస్యము లేకుండా ప్రజలకందరికిని రేషనింగు యేర్పరచబడును.

కొన-గోలు ఏర్పాటులు

ఇపుడు జనమునకు కావలసిన ధాన్యముల విషయములో కలిగిన యిబ్బందులకు మూలకారణమైన పక్షపాతము మరల కలుగకుండ చేయుటకు ముఖ్యముగా కావలసిన ధాన్యములన్నిటిని యిటుపైని తమ యేజన్సీల ద్వారా యిండియా దొరతనమువారే కొందురు. ఇందువల్ల ఎగుమతి వ్యాపారములో పోటీలు కలగజాలవు. ధరలు వక్రతితగానే వుండగలవు. వర్తకులు హెచ్చు ధరలకు వీటి నమ్ముటకు వీలుండదు.

సరఫరా యేర్పాటులు

ప్రతిరాష్ట్రములోను రాష్ట్రీయ దొరతనమువారే యీ సరుకులను ప్రజల కందజేసెదరు. ఇందుకు స్కీములను నిర్ధారపరచి తమ పరిశీలన కొరకు పంపవలెనని గూడ యిండియా దొరతనమువారు రాష్ట్రీయ దొరతనములకు వ్రాసిరి.

ప్రవీణులు చేయువని

బ్రిటనునుంచి వక ఆహార పదార్థముల ప్రవీణుడు త్వరలోనే యిండియాకు వస్తాడు. బ్రిటను దేశములో యిట్టి పరిస్థితులు యేర్పడినప్పుడు అచట దొరతనమువారు చేసిన యేర్పాటులను గురించియును, రేషనింగును గురించియును, పదార్థములను ప్రజల కందరికిని సమకూర్చుటను గురించియును యితడు యిండియా దొరతనమునకు సలహా చెప్పుచుండును.

బొంబాయిలో రేషనింగు

బొంబాయి, జనవరి 25:—

బొంబాయిలో గోధుమలు మొదలైన ధాన్యములకు రేషనింగు ఏర్పరుపబడెను. ప్రతియింటికిని నెంబరులనువేయునట్టి పని పూర్తిఅయినది. ఇటుపైని ఆఫీసరులు ప్రతి యింటికిని వెళ్లి జనసంఖ్య మొదలైన విషయములను తెలుసుకొందురు. (అ. ప్రె.)

గోదుమల ధర నిర్ణయం - సింధుప్రభుత్వ నిర్ణయం

కరాచీ, జనవరి 25:—

గోధుమలమీద ధరల పరిశీలనను తొలగించుచు యిండియా దొరతనమువా రిపుడొక వుత్తరువుచేసిరి. దానిని గురించి ఆలోచించుటకు నేడు వుదయమున సింధు మంత్రివర్గమువారి సభ జరిగినది. వీరు పెక్కు గంటలసేపు చర్చించిరి.

"సింధులో గోధుమలమీద ధరల పరిశీలన నిపుడు తొలగించినచో వర్తకులు గోధుమల ధరను చాలా హెచ్చు చేసెదరు. అందువలన పేదవారికిని మధ్య తరగతులవారికిని చాలా యిబ్బంది కలుగును. గనుక సింధు రాష్ట్రములో గోధుమలమీద ధరల పరిశీలనను తొలగించనూడదు" అని మంత్రివర్గమువారు నిశ్చయించిరి. ఈ నిర్ణయమును కీరు యిండియా దొరతనమువారికి తెలియజేసిరి.

జర్మను జలాంతర్గాముల ఉపద్రవం

మాంట్రియల్, జనవరి 25.—

నార్వేకాకాఖాతికారు జైసె అడ్మిరలుపక్సీ డబ్ల్యూ నెల్సన్ గారు యీవారం యిట్లు చెప్పిరి:—

జర్మను జలాంతర్గాములబలము హెచ్చుచున్నదని అనుకోటానికి కారణములుకలవు. జర్మనులకు నెలకు 10 జలాంతర్గాముల వంతున మినులుయుండుచున్నదని అభిప్రాయమైయున్నది. రాబోవు వసంతకాలములో నెంటు లారెన్సలో మిత్రశత్రు జలాంతర్గాముల దాడులు ప్రారంభము కావచ్చుననియు, యితరచోట్లలోకూడా ప్రారంభమగుట యుద్ధము తీవ్రత దాల్చవచ్చుననియు యీనాకు ఫికారి కెనడాను హెచ్చరించెను. జలాంతర్గాముల ఉపద్రవమును అరికట్టుటకు నైవాతీనాలు ఎక్కువ విమానాలతో విశేషముగా తోడ్పడినచో సాధ్యమగునని వారు చెప్పిరి.

మధ్యధరాలో ఆక్సిసునావల ముంపు

లండన్, జనవరి 25:—

మధ్యధరా సముద్రము మధ్యభాగములో బ్రిటిషు జలాంతర్గాములు యింకా కొన్ని ఆక్సిసునావలను ముంచెనని అధికారరీత్యా ప్రకటింపబడెను.

ఒక చిన్న శత్రుసప్లయినావను రెండు మధ్యసైజు సప్లయినావలను డెన్నావద్ద మన జలాంతర్గాములు ముంచెను. మరికొటియో దీనికి అవలగా ఒక పెద్ద శత్రునావకు టార్పిడో తగిలెను. అది బహుశ్రమ మునిగియుండును. సార్డినియా తూర్పుతీరపు ఆవల ఒక సప్లయినావ, లైనాతీనావ ముంచబడెను. మరొక లైనాతీనావ గెడిపోయెను.

భోపాలులో స్టాండర్డుగుడ్డ విక్రయం

భోపాలు, జనవరి 25:—

భోపాలు సంస్థానము యిప్పటికీ స్టాండర్డుబట్టను మార్కెటులో ప్రవేశపెట్టి ప్రతిరోజు నాలుగు లేక అయిదు వేల గజాల గుడ్డనంతను దాదాపు రెండు లక్షల గజాలను నగరములలోను గ్రామాలలోను ప్రభుత్వ డిపోల ద్వారా అమ్ముచున్నది. ఈ గుడ్డ గజాని 6 అణాలప్రకారంఅమ్మబడుచున్నది

కుర్స్కును చుట్టుముట్టుటకు ఎక్కువ అవకాశము

టిఖారెట్స్కాపంకకు రష్యనుల పురోగమనం

మాస్కో, జనవరి 25:—

వరోనెజు రంగమున వరోనెజుపట్టణమును రిప్పుగా తామాక్రమించినట్లు రష్యనులు ప్రత్యేక ప్రకటన వెలువరచిరి. ఈ పట్టణమునుండి పడమరగా కుర్స్కువంకకు రైలుమార్గము కలదుగనుక కుర్స్కును చుట్టుముట్టి పట్టుకొను కార్యము సులభమగుచున్నది.

వరోనెజు పట్టణమును శత్రువు ఎప్పుడును వశముగావించుకొనలేదు. ఈ పట్టణమును తమచేతిలో నుంచుకొనగలుగుటవల్లనే రష్యనులు స్టాలిన్గ్రాడు రంగములో విజయము సాధింపగలిగిరనుట అతిశయోక్తికాదు. ఈ పట్టణములో కొలదిమేరను మాత్రమే శత్రువు ఆక్రమించియుండును. అచ్చటనుండికూడ ఇప్పుడు తరిమివేయబడెను. పట్టణ పరిసరములలో జరిగిన యుద్ధమున జనవరి 24 వ తేది, 11 వేలమంది శత్రుసైనికులు ఖైదీలుగా చిక్కిరి. వీరితో కలసి, వరోనెజు రంగమున కడచిన 11 రోజులలో పట్టుపడిన శత్రుసైనిక ఖైదీలసంఖ్య 75 వేల నుచున్నది. రష్యనుల ధాటికాగలేక వరోనెజుకు పడమరను నైరృతిదిక్కునుగల దాన్ తీరమును శత్రువు ఖాళీచేసి వెడలిపోయెను.

వరోనెజును పట్టుకొంటి మని ఆముగ్ధ జర్మనులు ప్రకటించుకొనిరి. అప్పుడు పట్టణములో కొలువుపెట్టి అత్యల్పభాగమును మాత్రము వారు వశపరచుకొని యుండిరి.

కుర్స్కు ఖార్కోవుల కపాయము

వరోనెజుపతనముతో కుర్స్కులోని జర్మనుల కపాయము హెచ్చినది. వరోనెజునుంచి సరాసరి కుర్స్కుకు ఒకరైలు మార్గముకలదు.

వరోనెజు-రాస్టావు రైలుమార్గమునీదా నుండి పడమరగావచ్చి వాల్యూకిని పట్టుకొన్న రష్యనుసేన యూక్రేనులోని ఖార్కోవుకు 70 మైళ్లదూరమున నున్నది. వరోనెజు - కుర్స్కు రైలుమార్గమున కతి సమీపమునకు ఒక రష్యను సేన వచ్చియున్నది.

ఖార్కోవు ప్రాముఖ్యము

కుర్స్కు ఖార్కోవులు గొప్ప రైల్వే జంక్షనులు. ఒకవేళ రాస్టావును రష్యనులు వెంటనే పట్టుకొన లేక కాకససులోని శత్రుసేన రాస్టావు మీదుగా ఉత్తరముగా పారిపోగలిగినను, ఖార్కోవు రష్యనుల వశమైనచో, ఖార్కోవు వద్ద ఈ శత్రుసేనలకు అడ్డంకి ఏర్పడును. దక్షిణరష్యాలోని శత్రుసేనల కన్నిటికి జర్మనీనుండి సప్లయిలు ఖార్కోవుమీదుగానే రావలసియున్నవి.

జర్మనుల సందిగ్ధ స్థితి

సకాలమున పారిపోక నిలిచిపోరినచో స్టాలిన్గ్రాడు రంగములో వలె అపజయము చేకూరును. వినాశము తప్పదు. సవకకు తగ్గినచో అతిముఖ్యమగు స్థలములను కోల్పోవలసివచ్చును. అందువల్ల జర్మనులకు ఏమిచేయుటకును పాలుపోవుటలేదు.

ఒకచోట నెయ్యిమంగి శత్రుసైనికులు లొంగిపోయిరి.

కామెన్స్క-రొసోషుల మధ్య

వరోనెజు రంగ దక్షిణభాగమున వరోనెజు-రాస్టావు రైలుమార్గమున రొసోషు కామెన్స్కలమధ్య మూడు వేలమంది జర్మను సైనికులను రష్యనులు పట్టుకొనిరి.

వాల్యూకీ-కొంద్రసేవ వద్ద యీ రైలు మార్గమును రష్యనులు మూడుకోట్ల ఛేదించినట్లు రాయిటరు ప్రత్యేక విలేఖరి వృత్తాంతములో కలదు.

రైలుమార్గము ఛేదింపబడినమీదట రోటు స్టారోబెల్స్కు. స్టారోబెల్స్కుకు 17 మైళ్ల దక్షిణమున మార్టిన్నాకూడ పట్టుపడినది.

రాస్టావు రంగం

కాకససులోని శత్రుసేన మడ్డాకు-రాస్టావు రైలుమార్గము నీగుగా రాస్టావు చేరుకొని అచ్చటినుండి ఉత్తరముగా పారిపోవలసియున్నది. మార్గాంతరము లేదు. అది రాస్టావు చేరుకొనులోగా రష్యనులు రాస్టావును ఆక్రమించినచో ఈ శత్రుసేన

(2 వ పేజీ చూడుడు)

అహింస విషయమై గాంధి పట్టుదల

రాయబారాలు భగ్నమగుటకు నిజమగు కారణం

క్రిప్సుతో అమెరికా ప్రతినిధి సంభాషణ

[అమెరికాలోని అసోసియేటెడ్ ప్రెస్ ప్రతినిధి మ్యూయెట్ మెకంజీగారు సర్ స్టాఫర్డుక్రిప్సుగారితో సంభాషించి, ఆవిషయమై మాంచస్టరు గార్డియను పత్రికలో ప్రచురించిన వివరములు ఈ దనువ ప్రకటింపబడినవి.]

భారత రాజకీయ సమస్యకంతకు గాంధిగారి అహింసా సిద్ధాంతమే కీలకం అని క్రిప్సుగారి అభిప్రాయం. గాంధిగారా సిద్ధాంతాన్ని వదలుటకు 'సుతరాం' అంగీకరించరు. దీనివలన, వ్యక్తిగతంగా గాంధిగారిపై ఎక్కువ అభిమానంకలిగి వారిని అనుసరించుచుండే ప్రధాన మన వ్యక్తులు యెవ్వరుగూడ, సంగ్రామం సాగించే ప్రభుత్వంలోనికి - ఆప్రభుత్వముయొక్క స్వరూప స్వభావాలెట్టివైనా గూడ - పాల్గొనుట అసాధ్యమగుచున్నది. ఇట్టి స్థితిలో భారతదేశంలో స్వతంత్ర జాతీయ ప్రభుత్వము నేర్పరచిన యెడల-ఆప్రభుత్వం సంగ్రామమును సాగించుటకు అంగీకరింపకపోవచ్చు. అంతేగాక, బ్రిటనుయొక్క శత్రువులతో వేరుగా సంధిచేసుకొనినా చేసుకోవచ్చు. చావుబ్రతుకులపోరాటంలో వున్న బ్రిటిషు ప్రభుత్వము ఇందుకెటులంగీకరించగలదు.

- "బ్రిటిషు ప్రభుత్వమువారి సూచనలను కాంగ్రెసు కార్యసంఘం నిరాకరింప నిశ్చయించినప్పుడు గాంధీగారచటలేరు. అందుచే, ఆ నిర్ణయానికి గాంధిగారే వ్యక్తిగతంగా కారణమని నేను చెప్పను. అయినా, గాంధిగారి అభిప్రాయాలూ సిద్ధాంతాలూ, కాంగ్రెసు కార్యవర్గంలోను, జాతీయోపసంఘంలోనూ పూర్తిగా వ్యాపించియున్నాయి. వారు, ప్రభుత్వసూచనలను నిరాకరించారు. భారతదేశస్వాతంత్ర్యసమస్య ఏవిధంగానైనా పరిష్కారం కావాలంటే, కాంగ్రెసుయొక్క అంగీకారం పుండితీరాలని క్రిప్సుగారు చెప్పిరి.

మహానాయకుడు

గాంధీగారు, ప్రపంచమునందలి ఉత్తమోత్తమ పురుషులలో నొకరని, సెటిమహానాయకులలో నొకరనీ సర్ స్టాఫర్డు గారు చాలా ప్రశంసించారు. "గాంధీగారికి తన సిద్ధాంతాలలో గాఢమగునమ్మకం. అతని సదుద్దేశాలను సద్భావాన్ని శంకించుటకు ఏమాత్రం వీలులేదు. అహింసలో గాంధిగారి కంతగాఢమైన విశ్వాసముండుటవలన, కాంగ్రెసుకూడా అహింసా సిద్ధాంతాన్నే అనుసరిస్తుంది. అందుచే, యుద్ధం సాగించుమన్న ప్రభుత్వంతో సహాయనిరాకరణం చేయవలసి వుంటుంది

కాంగ్రెసు సహకారం అవసరం

భారతదేశంలో, అందు ముఖ్యంగా కాంగ్రెసుమహాసభలో, గాంధిగారికున్నంత పలుకుబడి, మరియే ఒక్క వ్యక్తికి లేదు. భారత సమస్య పూర్తిగా పరిష్కారం కావాలంటే, కాంగ్రెసుకూడా పాల్గొనాలె అని క్రిప్సు అభిప్రాయం.

భారతీయులలో ఏకీభావంలేనందువల్ల ఇట్లు జరిగింది

భారతీయులకు తమలోతాము ఏకీభావం కుదుర్చుకోగల్గి వుంటే, వ్యవహారాలన్నీ వారెట్లా కోరితే, అట్లా జరిగేవి. అట్టి ఏకీభావం లేకపోవుట—భారతీయుల దృష్టిలో—చాల విషాదకరం" అన్నాడు సర్ స్టాఫర్డుగారు.

సమాధానపూర్వకంగా భారతసమస్యను పరిష్కరించుకోడానికి ఇంకా అవకాశం వున్నదా యని నేను ప్రశ్నించాను. క్రిప్సుగారు ఇలా అడిగారు. కాని, అది ఆశాజనకంగా లేదు. అయినా, క్రిప్సుగారి నివేదనను అంగీకరిస్తే, సమాధానానికింకా కొంతకాలాలు లేకపోలేదు.

ఇండియా స్థితి

వివరాలు తెలిసికొన అమెరికనుల ఆదుర్దా

బేగం షా నవాజ్ అభిప్రాయాలు

కరాచి, జనవరి 26:—

అమెరికా సంయుక్తరాష్ట్రములలో జరిగిన పసిఫికు రిలేషన్స్ యిన్‌స్టిట్యూటువారి సభలో పాల్గొనుటకు యిండియానుండి అమెరికాకు వచ్చిన బేగముషా నవాజ్‌గారు అమెరికానుండి నిన్నను కరాచీవచ్చిరి. ఆమె రూ విలేఖరితో యిటులతెలిపిరి.

"అమెరికా సంయుక్త రాష్ట్రములలోని ప్రజల కెవరికిని ఇండియానుగురించి లేశమైనను తెలియదు. ఇండియాను గురించి పూర్తిగా తెలుసుకొనవలె నని వారందరును అత్యధికముగా కోరుచున్నారు. అందువలన యెవరేమి చేప్పినను నమ్ముచున్నారు. చాలామంది పూర్తిగా అసత్యములైన విషయములను కొందరు సగము అసత్యములైన విషయములను వారికి తెలుపుచున్నారు. ఇప్పుడు ఇండియాను గురించిన నిజమైన వార్తలు ప్రతిదినము అమెరికా పత్రికలలో వెలువడుటలేదు. పిటిని వారికి పంపుటకు మనము యిండియాలో గట్టి ప్రయత్నమును చేయవలెను. ప్రతి విషయమును గురించి యును నిజమైనవార్తలు ప్రతిదినమును యింకాగానుండి అమెరికాకు పంపబడు చుండవలెను. ఇండియాలోనున్న అమెరికా పత్రికల విలేఖరులందరును అన్ని విషయములను సాకల్యముగా తమ పత్రికలకు పంపుచుండవలెను.

విల్కీగారే భావికాలపు నాయకుడు

ఇండియాను గురించి పూర్తిగా తెలుసుకొనవలెనను కోరిక అమెరికావారి కందరికిని యిపుడు మితిమీరిపోయివున్నది. దీనిని మన వేరియులు సరిగా తెలుసుకొనజాలరు. నేనా దేశములో ఆరువారము లుంటిని. యీ ఆరువారములలోను అమెరికావారు నాకు వూపిరాడ నియ్యలేదు. ప్రతిరోజునను మిక్కిలి హెచ్చునుంది నా బసకు వచ్చుచుండిరి వారసేక ప్రశ్నల నడుగుచుండిరి. నేను వెండెలు విల్కీగారితో కూడ మాట్లాడితిని. విల్కీగారే భావికాలపు నాయకుడని నేను నిర్ధారణగా చెప్పగలను.

అట్లాంటికు ఛార్టరు

అట్లాంటికు ఛార్టరు యిండియాకు కూడ వర్తింపజేయబడునను టట్టి సంశయమును లేదు. పసిఫికుస్థితిలో జరిగిన నష్టములను నేను వెల్లడించజాలను.

బేగముషా నవాజుగారు 28 వ తేదిని ఢిల్లీ చేరెదరు. ఢిల్లీలో రాజప్రతినిధితో మాటలాడెదరు.

మార్సియిల్సులో తిరుగుబాటు

జ్యూరిచ్, జనవరి 25:—

మార్సియిల్సులో యిండ్లయందు ఛాను కొని తిరుగుబాటు చేస్తున్నవారిని అణచేందుకు జర్మన్ఫిరంగులు టాంకులు మార్సియిల్సుపాతిలేవుకు తొందరగా రాబడుచున్నవి. తిరుగుబాటుదారులు యిండ్లలో నుండి అక్కడికి వచ్చే ప్రతివారిమీద కాలుస్తున్నారు. జర్మను సైనికులూయిండ్లను చుట్టుకొనియున్నారు. ఫ్రెంచిపోలీసులకు జర్మను సైనికులకు కొన్నాళ్లనుండి ప్రజలు యిచ్చిన ప్రతిఘటన నోపలుచుచేయుచున్నారు

నగరము రక్షించేనిమిత్తం వారైయిల్సులో 60'0 ప్రజలను విషీ ఫ్రెంచిపోలీసులు అరెస్టుచేశారని విషీరేడియో యీనాటి ఉదయం తెలిపెను. పోవాల తిరుపరి యీ అరెస్టులు జరిగెను. సుమారు 1000 హోటళ్లు మూసివేయబడినవని ఉత్తరువు గావింపబడెను

మల్లు, లాంగ్‌క్లాత్ మొదలైన తెల్లవస్త్రములు

కల్లిడైకురిచి, కవుండపాడి, ఉరవకొండ, రాజమండ్రి, యితర పలు కేంద్రములలో కో-ఆపరేటివు వీవర్సు సొసైటీల వారిచే చేనేతమగ్గములపై తయారుచేయబడినవి.

మద్రాసు, స్ట్రీట్లు కేసు 2/38, ఫ్రీక్రాస్ నోడ్లువంటిలి మా అమ్మకపు యింపోరియములోను యితర మా 15 యింపోరియములలోను అమ్మబడును.

మద్రాసు హ్యాండ్‌లూం వీవర్సు ప్రొవిన్షియల్ కో-ఆపరేటివు సొసైటీ, లిమిటెడ్,

1/159 మౌంటురోడ్, మద్రాసువారి ప్రకటన

అమ్మకానికి సిద్ధముగ నున్నవి

శ్రీ నాగేశ్వరరావు పంతులుగారి

త్రివర్ణచిత్రముగల

1943 సం॥ క్యాలండరు

వెల కొక కాగితము చొప్పున గలదు, కరపత్రములు, పెద్దవి మరియు చిన్నవి కలవు. వెల 1-4 పోస్టేజితోసహా. రు 0-4-0 100-కు రు 16-0-0.

ఆంధ్రపత్రిక ఆఫీసు,

పోస్టుబాక్సు నెం. 212, మద్రాసు.

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ పుష్య బ॥ షష్ఠి 1943 సం॥ జనవరి 27 బుధవారం

బు॥ ష రా 10-56 హ సా 6-25 వర్జ్యం రా 2-25 మొ 4-1 కు.

బ॥ సప్తమి జనవరి 28 గురువారం

గు॥ స రా 10-20 చి సా 6-51 వర్జ్యం రా 11-59 మొ 1-33 కు.

ఆంధ్రపత్రిక

1943-వ సం॥ జనవరి 26 తేది

మంగళవారము

'తప్పులెన్నువారు...?'

"ప్రస్తుత రాజ్యాంగ ప్రతిష్టంభనాన్ని పరిష్కరించగలిగినట్టి, హిందూ ప్రజలతరఫున బాధ్యతతో మాట్లాడగలిగినట్టి, హిందూ సంస్థ యేదీ దేశంలో లేదా? తమ అంతరంగంలోనూ, తమ వైఖరిలోనూ కొంత పరివర్తనాన్ని ప్రదర్శించి ముసల్మానులతోనూ, ముస్లింలీగుతోనూ రాయబారం నెరపి, రాజీకి రావలెనని కాంక్షించేవా రెవరైనా ఉన్నారా?" అని ముస్లింలీగు అధ్యక్షుడు జిన్నాగారు మొన్న బొంబయిలో వుపన్యసిస్తూ ఉత్కంఠతో అన్నారు. రాజకీయ ప్రతిష్టంభనా పరిష్కారానికి ఇంతటి ఆతురతను, హిందూముస్లిం సమాధానానికి ఇంతటి ఆవేదనను పైనుదహరించిన వాక్యాల్లో ప్రకటించిన జిన్నాగారు ఈ ఆశయాలు సిద్ధించటానికై తామెంతవరకు తోడ్పడుతున్నారో ఒక్కతూరి ఆత్మపరీక్ష చేసుకుంటే ఎంతో బాగుంటుంది.

నానాజాతిసమితిచేత ప్రతిపాదింపబడిన మైనారిటీ సమస్యాపరిష్కార సూచనలకు భిన్నంగానూ, ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు విరుద్ధంగా కూడా చరించి కాంగ్రెసు ఏవిధంగా నైనా ముసల్మానులను, ముస్లింలీగును తృప్తిపరచటానికి ప్రయత్నించింది. లక్నో ఒడంబడికను అంగీకరించింది. ప్రత్యేక సాంఘిక నియోజకవర్గాలను ఆమోదించింది. చిట్టచివరకు, రాష్ట్రాలకు రెసిడ్యుయరీ అధికారాలివ్వటానికి కూడా సమ్మతించింది. ప్రజాసత్తాక లక్ష్యాలను ఏమాత్రం పాటించే రాజకీయ సంస్థ ఐనప్పటికీ ఇంతకంటె ఎక్కువ సమాధాన బుద్ధిని ప్రదర్శించ లేదు. కాంగ్రెసు ఇంతటి త్యాగాన్నీ, సహనభావాన్నీ కనబరచినా కూడా ముస్లింలీగు వైఖరిలో చిన్నమెత్తు మార్పు కూడా కానరాలేదు. కాంగ్రెసు ఒక అడుగు దిగివచ్చినకొద్దీ జిన్నాగారు ఒక మెట్టు పైకెక్కుతూ నచ్చారు. కాంగ్రెసు నాయకులైన శ్రీ రాజేంద్రప్రసాదు, మౌలానా అబుల్‌కలాం అజాద్, జవహర్‌లాల్ నెహ్రూ, మహాత్మగాంధిగార్లు అనేక దఫాలు జిన్నాగారితో సమాధానం కుదుర్చుకోటానికి ప్రయత్నించి విఫలమనోరథులైనారు. ఎన్నోసార్లు వినయవిధేయతలతో క్వాయిదే అజాం జిన్నాగారిని సందర్శింపనెంచికూడా పరిభవించబడిన సంగతిని మౌలానా అజాద్ గారు అలహాబాదు సమావేశంలో బహిరంగం చేశారు. అందుచేత కాంగ్రెసు ముస్లింలీగునువుపేక్షించిందని గానీ, హిందూ ముస్లిం సఖ్యతకు పాటుబడ లేదని గాని జిన్నాగారనటంకంటె సత్యేతరం మరొకటుండదు. హిందూ ముస్లిం సఖ్యత లేందే ఇండియాకు స్వపరిపాలన లేదని గాంధిగారంటూ వుండటమే ఈ పరిష్కారావశ్యకతను కాంగ్రెసునూ, గాంధి మహాత్ముడునూ అత్యంత ప్రధానంగా పరిగణిస్తూ వచ్చారనటానికి ప్రబల నిదర్శనం. కాని, జిన్నాగారి పాకిస్థానవిధానం గాంధిజీ వైఖరిలో సైతం మార్పు తెప్పించింది. గాంధిగారి కేమి, కాంగ్రెసు కేమి,—ముసల్మానుల్లో నైనా ఒక్క జిన్నాగారూ వారి అనుచరులకూ తప్ప,—అశేష భారత జాతికీ భారతస్వాతంత్ర్యం ఎంతముఖ్యమో భారతజాత్యైక్యత కూడా అంత ప్రధానమే. అలాంటి ఐకమత్యాన్ని పాకిస్థానపు గొడ్డలితో పడగొట్టటానికి వుద్యమిస్తూ, 'నే పట్టిన కుందేటికి మూడే కాళ్లు' అని వాదించే జిన్నాగారికి తమకంటిలోని దూలాలకంటె ఇతరుల కళ్లల్లోవుండే నలుసులు పెద్దవిగా కనిపించడంలో వింత లేదు.

కాంగ్రెసును నిందించటానికై హిందూమహాసభ కాంగ్రెసులో ఒక భాగమేననీ, కాంగ్రెసు, హిందూమహాసభలు స్థాపింపజూచే హిందూరాజ్యానికి ముసల్మానులు లోబడరనీ వాదించటంలో జిన్నాగారు పాకాతుర్యాన్ని ప్రదర్శించి వుండవచ్చునే గాని, సత్యాన్ని ఆదరించినవారు మాత్రం కాలేదు. కరాచీ కాంగ్రెసు సభలో ఆమోదించబడిన మత, పౌర స్వాతంత్ర్య హక్కుల తీర్మానానికి కాంగ్రెసు కట్టుబడివుంది. అంతేకాదు. స్వపరిపాలన సిద్ధించిన పిమ్మట ముస్లిం ప్రజాభిప్రాయం ప్రత్యేక రాజ్య స్థాపనకే సుముఖమని తేలితే అలాంటి కోరిక నెవ్వరూ నిరోధించలేరని కూడా గాంధిగారన్నారు. ఇంతస్పష్టంగా ప్రకటించబడిన కాంగ్రెసు వైఖరిని 'హిందూరాజ్యస్థాపన' అని అనటం రజ్జుసర్పభ్రాంతి తప్ప వేరు కాదు.

'ముస్లింలీగు కలిసివచ్చినా, రాకున్నా మేము మా దేశస్వాతంత్ర్యాన్ని సాధించుతామ' ని ప్రకటించిన హిందూమహాసభ యొక్క వైఖరిని విమర్శిస్తూ, ఈ నిర్ణయంవల్ల బ్రిటిషు డైహార్డుల చేతులు మరింత బలపరచినవారౌతున్నారని జిన్నాగారన్నారు. ప్రజాశయ ప్రతికూలవాదులైన బ్రిటిషు రాజ్యాంగవేత్తలకు ఇలాంటి అవకాశం కలగజేయరాదని వాస్తవంగా జిన్నాగారుద్దేశించినట్టయితే కాంగ్రెసుతో బాటు జాతీయ ప్రభుత్వ స్థాపనకొరకు తాము కూడా పాటుపడటం ప్రథమ కర్తవ్యం. ఇందుకు మారు జిన్నాగారింతవరకూ తామవలంబించుతూ వచ్చిన 'సనేమిరా' వైఖరినల్ల బ్రిటిషు ఆధిపత్యాన్ని ఈ దేశంలో చిరస్థాయి చేసేందుకే సాయపడినవారైనారు. రాజీ అనగా ఒకపక్షమే లొంగిరావటం కాదనీ, ఇచ్చిపుచ్చుకోటమే రాజీ లక్షణమనీ, మహత్ప్రయోజనాలకై అల్పప్రయోజనాలను కొన్నింటిని కోల్పోవటం అవసరమనీ జిన్నాగారింతటనైనా గ్రహిస్తారని నమ్ముతున్నాము.

మదరాసు విద్యార్థులు

మదరాసు, జనవరి 26:—

ఈ వారం మదరాసు కాలేజి క్రైస్తవ కళాశాల, పచ్చయప్పకళాశాల, మెడికలు లాయోలా కళాశాలల విద్యార్థులు అధిక సంఖ్యాకులు తరగతులకు వెళ్లలేదు.

ప్రెసిడెన్సీ కాలేజీ, మేరీ కాలేజీ, స్త్రీల క్రైస్తవ కాలేజీలలోకూడ విద్యార్థులందరు సమ్మెకట్టిరి. దేశీయవైద్యం, మెడికల కాలేజీల కాలేజీలలో మాత్రం కొద్దిమంది హాజరైరి. విద్యార్థులు ధర్నాలుచేసి స్వాతంత్ర్య ప్రకటనం గైకొని కరాచీలో విద్యార్థి ఉద్యమపు నిరసించుచు తీర్మానించిరి.

జువారావద్ద యుద్ధం

బ్రిటిష్‌సేన జర్మనుసేనను అడ్డగించుచున్నది

ఊనెల్పియాలోయలో అల్పమగు శత్రు సంచలనం

కైరో, జనవరి 25:—

రూటరు ప్రత్యేకవిలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:

ట్రిపోలీకి పడమరగా 60 మైళ్ల దూరములోనున్న జువారారేవును రక్షించుకోవలెనని జర్మనుసేన ఇంకా అక్కడ పట్టుదలగా పోరాడుచున్నది. జువారాకూడా విడిచి జర్మనులు వెళ్లిపోయి ట్యునీసియాకు సరిహద్దులలో ఉన్న మారెతుదుర్గశ్రేణికి చేరుకోవలసి యున్నది.

జువారానుంచి జర్మనులు వెనుకకు పారిపోవలెనని యత్నిస్తూఉంటే అమెరికను విమానాలు ఆశత్రుసేనలమీద బాంబులు వేయుచున్నవి. పారిపోవుచున్న జర్మను సేనలపైబడి బ్రిటిషుసేనలు అడ్డగించి సంహరించుచున్నవి.

మారెతు దుర్గశ్రేణికి రోమెలుసేనాని తన జర్మనుసేనతో చేరిన పిమ్మట అక్కడ కొంతకాలం నిదానంగా మకాముచేయగలరు. తనకు ఇటీవల కలిగిన నష్టములకు కొన్నిసర్దుబాట్లుచేసికొని తనసేనలను తిరిగి కట్టుదిట్టము చేసికోవలసి యున్నది.

ఈ ప్రాంతమంతయు పర్వతములతోను కొండలోయలతోను నిండియున్నది. గేబ్సుకు దక్షిణంగా సూరపర్వతాలుకలవు.

ట్యూనిస్ రేవులోనికి నావలు లాగూలెట్టి కాల్వద్వారా ప్రవేశించును. కాని యీ కాల్వయావత్తు మిత్రవిమానాల దాడులవల్ల ధ్వంసము చేయబడియున్నది. ట్యూనిస్ నుంచి జువారావరకు నావలమీద సామగ్రుల సప్లయిలున్నూ సహాయార్థమైన సేనలున్నూ జువారాలోనున్న రామెలు సేనానికి రావలెనంటె ఎంతవేగంగా నావలు నడచినా 5 గంటలకాలము పట్టును.

జువారాప్రాంతంలో శత్రువిమానాలు యెక్కువగా కన్పించడంలేదు కాని, జువారామీదకు, బెన్‌గార్డెనుమీదకు మెడైనైనుమీదకు మిత్రవిమానాలు దాడిచేసి బాంబులు వేయుచున్నవి.

ట్యునీసియా యుద్ధం

ట్యునీసియాలో వూసెల్లియా కొండలోయలో యుద్ధం ఇంకా జరుగుచున్నది. అచట ఒక పర్వతపంక్తిలో మిత్రసేనలు తమ స్థావరములను కట్టుదిట్టము చేసికొన్నవి. శత్రుసేనలు వెనుకకు తరిమివేయబడెను. మొత్తంమీద ఈరంగంలోని యితర ప్రాంతాలలో నేడు యుద్ధం లేకుండా శాంతంగానే వుంది.

ట్రిపోలీకి దక్షిణంగా జెబెలు మెహూజా పర్వతశ్రేణివైపుకు స్వతంత్ర ఫ్రెంచిసేనలు ముందుకు చొచ్చుకొని వచ్చినవి.

ఉత్తరాఫ్రికా యుద్ధం

ట్రిపోలీకి పశ్చిమంగాఉన్న జువారా రేవుమీద బ్రిటిషు అష్టమసైన్య విమానాలు నిరంతరంగా బాంబులువేసినాయి. బ్రిటిషు అష్టమసైన్యం ట్రిపోలీదాటి ఇంకా ముందుకుపోతూనే ఉంది. బెన్‌గార్డెనుమీదకూడా బ్రిటిషు విమానాలు బాంబులువేస్తున్నాయి దానికి ఇంకా పడమరగానున్న మెడైనైను మీదకూడా బాంబులు వేయబడెను. ట్యునీసియా సరిహద్దులనుదాటి 60 మైళ్లు ట్యునీసియాలో ప్రవేశించితే మెడైనైనుఉంది.

రెండు శత్రునావలు సిసిలీకి దూరంగా ముంచబడెను. ఒక శత్రుడెస్ట్రాయరు నావకు సూటిగా బాంబుదెబ్బ తగిలెను.

రష్యా యుద్ధం

(1-వ పేజి తరువాయి)

ఎచ్చటికిని పోవుటకును దారిలేక చిక్కుపడుట తప్పదు.

సాల్స్క్-రాస్టావు బ్రాంచి రైలుమార్గము మీదుగా రాస్టావుపంకకు రష్యను పురోగమనము సాగుచున్నది. శత్రువు దాచియుంచిన టాంకులను ఇచ్చట విశేషముగా వాడుచున్నను ప్రయోజనము గాంచుట లేదు.

కాకససురంగం

యుద్ధము జరుగుచున్నది, కాకససు పడమటి భాగములోనే. ఇచ్చట, టిఖారెట్స్కను, ఇంకను దక్షిణమున క్రాపాట్కినను, రష్యనుల ముఖ్యలక్ష్యములు.

టిఖారెట్స్క

వారు మొలోటోవస్కో బెజోపాస్కోలను ఆక్రమించి టిఖారెట్స్కపంకకు దక్షిణముగా మరి 12 మైళ్లు ముందుకు వచ్చిరి.

క్రాపాట్కిను

ఆర్మవీరునుండి ఈశాన్యముగావచ్చు రష్యనుసేన క్రాపాట్కినకు 22 మైళ్ల దూరములో నున్నది. కామినో బ్రొడ్స్కయాను స్వాధీన పరచుకొనెను.

టిఖారెట్స్క పంకకు ఒకరష్యను సేన ఉత్తరమునుండి దక్షిణముగాను ఇంకొక రష్యనుసేన రాస్టావు-మజ్డాకు రైలు మార్గము మీదుగా ఉత్తరముగాను పయనము సాగించుచున్నవనియు, వీటి రెంటి వత్తిడి జర్మనులకు దుర్భరముగా నుండగలదనియు రాయిటరు ప్రత్యేకవిలేఖరి వ్రాయుచున్నాడు. స్టాలిన్‌గ్రాడు-క్రాస్నొడారు రైలు మార్గమును రాస్టావు-మజ్డాకు రైలు మార్గమును కలియుచోటు టిఖారెట్స్క. అదికాక, కాకససునుండి పెట్రోలును కొనివచ్చు గొట్టముల వరుస టిఖారెట్స్కమీదుగానే రాస్టావు పోవుచున్నది.

పారిపోవు శత్రుసేనలకు రష్యనువిమానములకట్ల హింస తప్పటలేదు. జర్మను సైనికులను సురక్షితస్థలములకు జేరవేయ శత్రువిమానములు వీటి ఆగ్రహమునకు బలియగుచున్నవి.

రష్యను కార్యక్రమము

నల్లసముద్రపు కోస్తానుండి రాస్టావు-మజ్డాకు రైలుమార్గమువరకునొప్పిపోవు బ్రాంచి రైలుమార్గములనుఛేదించుటకూడ రష్యను కార్యక్రమములో ముఖ్యమైన అంశము.

రైలుమార్గముల వెడల్పు మార్పుట

తమ రైళ్లునడచుటకు వీలుగా జర్మనులు కాకససులోని రైలుమార్గములను మీటరుగాజిగా మార్చియుండిరి. రైలుపట్టాల మధ్య దూరపు వెడల్పు తగ్గించిరి. ఇప్పుడు రష్యనులు వాటిని తిరిగి స్వానపరచుకొనుటవల్ల తమ వెడలుపుపాటి రైలుబండ్లునడచుట కనుకూలంగా మరలవాటిని విశాల మొనరించుకొనుచున్నారు.

బెలయాగ్లినా స్వాధీనం

బెలయాగ్లినా రష్యను అధీనమునకు వచ్చినది.

స్టాలిన్‌గ్రాడు రంగం

స్టాలిన్‌గ్రాడు ప్రదేశమున పడమరను ఉత్తరమునను తమరక్షణలను రష్యనులు ఛేదించుటవల్ల అచ్చట తమ సేనలస్థితికష్టతరమైనట్లును, రష్యనుసైనిక వలయము ఒగియుచున్నట్లును జర్మను రేడియో ఒప్పుకొనెను.

రష్యా ఉత్తర అగ్రం

స్టాకుహోం, జనవరి 25:—

రష్యా ఉత్తరఅగ్రమున పెట్సమో ప్రదేశమున లిట్సాలోని జర్మను రక్షణలను రష్యనుసేన ఛేదించెను. ఇందువల్ల ఫిన్లాండున కపాయముతటస్థించగలదు.

జర్మను ప్రకటన

మాస్కో, జనవరి 25:—

జర్మను సైనికాధికారియగు డియెట్మార్ గారు రేడియోద్వారా జర్మనుప్రజల నుద్దేశించి యిట్లు చెప్పిరి:—

"రష్యాలో మనపక్షమునకు చేకూరుచున్న పరాజయ మెంత తీవ్రమైనదో మీకు చెల్లడించుట నాధర్మము. మనసేనలు పారిపోయి మనకుకురానిచో నాశనమగుట తప్పదు."

జర్మను సేనలింకను వెనకకుతగ్గి ఒకచోట స్థిరపడి యుద్ధముచేయు నని జర్మనువార్తా సంఘముయొక్క సైనికవిలేఖరి వ్రాసెను. రష్యను సైనికులే అధికసంఖ్యాకులుగా నున్నట్లేత జొప్పుకొనుచున్నాడు.

పరోనెజును తాము కావలెననియే ఖాళీ చేసినట్లు జర్మను ప్రకటనలో కలదు.

స్టాలిను ప్రకటన

వివిధరంగములలో పోరు రష్యను సైనికులకు స్టాలిను పంపిన సందేశము:—

"రెండుసెలవులలో చాలా విస్తీర్ణమైన ప్రదేశములో శత్రురక్షణలను భగ్నమొనర్చితిమి. 102 శత్రుడివిజనులను నాశనముచేసితిమి. 2 లక్షలమందిని ఖైదీలుగా పట్టుకొంటిమి. 13 వేల ఫిరంగులు వారివి వశపరచుకొంటిమి. 250 మైళ్లు మనము ముందుకు పోగలిగితిమి."

రంగూనువై విమానదాడి

ఢిల్లీ, జనవరి 25:—

అమెరికను విమానాలు నిన్న పట్టపగలు రంగూనుపై విమానదాడి జరిపెను. అనటి రేవులోనున్న శత్రునావలమీద బాంబులు వేసెను. ఇవేల టన్నుల యొక శత్రువర్తక నావకు సూటిగా దెబ్బతగిలెను

విమానదాడి రక్షణ ఏర్పాటులు

(*)

భారతస్వాతంత్ర్యావశ్యకత

ఢిల్లీ సమావేశంలో రాష్ట్రప్రతినిధుల విమర్శలు

(మా ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, జనవరి 25:—

సివిలు డిఫెన్సు ప్రతినిధుల సమావేశము నేడుదయము తిరిగి సాగినపుడు, కాగితముపై కంట్రోలు నిబంధనను సడలింపవలసినదనియు, అదిసాధ్యముగానిచో 'ఘరానా పత్రికల' ని ప్రభుత్వమువారికి రోచినవానికైనను కొన్ని సౌకర్యములనాసగవలెననియు చాలమంది సభ్యులు, ప్రభుత్వవిధానమును విమర్శించిరి. బెంగాలు ప్రప్రధానియగు ఫజుల్‌హక్కుగారిసందర్భమున మాటలాడుచు, ప్రజలలో ధైర్యస్థయిర్యముల వ్యాపింప చేయుటకు వార్తాపత్రికలెంతవరకు దోడ్పడగలవో వివరించి, వానికి కావలసినంత కాగితమును సప్లయి చేయవలసినదని మందలించిరి. దేశరక్షణ దృష్టితో చూచినను గూడ ఇది చాల అవసరము, యుద్ధరంగమున సైనికులవలెనే దేశమున ప్రజలనుగూడ మంచి ధైర్యోత్సాహములయందుంచుట ముఖ్యము. ఆహార పదార్థముల లోపముచే కలుగుచున్న కష్టములనుగూడ పలువురు సభ్యులే సమావేశమున చెల్లడించిరి. బెంగాలులో చాలమంది ప్రజలు పట్నములనువదలి పల్లెలనుచేరుట, భయపడి గాదనియు, ఆహారపదార్థములు లభింపక పోవుటచేతను, గరలు హెచ్చుటచేతను, చాలవర కిందుకు కారణమనియు బెంగాలు సభ్యులు కొందరు చెల్లడించిరి.

సివిలుఉద్యోగుల వైఖరివిమర్శ

ఫజుల్‌హక్కుగారు, ఎ. ఆర్. పి. ఏర్పాటులగురించి మాటలాడుచు, బెంగాలు నందరి పర్మెనెంటు ఉద్యోగుల వైఖరిని తీవ్రముగ ఖండించి, ఎ. ఆర్. పి. లో పనిచేయుటకు అంగీకరించిన వచ్చుచున్న భారతీయులు, ప్రజాసేవాపరాయణతచే ప్రేరేపింపబడివచ్చుచుండిరను విషయము నీయధికారులు గుర్తించుటవసరము. భారత ప్రభుత్వము వారీ విషయమున స్థానికాధికారుల హెచ్చరింపవలసి యున్నది.

పి. ఎన్. సప్రూగారు. ఎ. ఆర్. పి నిర్మాణము అధిక తరముగ ప్రజాదరణబడయునటుల చేయవలెనని పల్కిరి. వైనా, రష్యా మొదలగు దేశములలో ప్రజలు తమ స్వాతంత్ర్యమును, తమ దేశము యొక్క భవిష్యత్తును ఈ సంగ్రామముపైనే ఆధారపడియున్నదని దృఢముగ భావించుచున్నారు. అందుచే ఆ దేశమునందలి ప్రజలు భారతీయులకంటె ఎక్కువ ధైర్యస్థయిర్యముల గన్పరుపగల్గుచున్నారు. భారత కేంద్రప్రభుత్వముమాట యెటులున్నను, రాష్ట్రములందైన మరల ప్రజాప్రభుత్వములను నెలకొల్పవలసియున్నదని సప్రూగారు నుడివిరి.

పండిత కుంజ్రూగారు ప్రసంగించుచు, భారతదేశపు రాజకీయ స్థితి మారి, తమకు గూడ స్వాతంత్ర్యమేర్పడునని భారతీయులు భావించగలుగునట్లు, ప్రజలందరును సంపూర్ణోత్సాహముతో పాల్గొనెదరని పల్కిరి.

గత వారము లేపటి దినమున కమిటీగా సమావేశమై రాష్ట్రములలో సివిలు డిఫెన్సు ఏర్పాటుల గురించి విపరముగ చర్చించెదరు

గ్వెడాలు కెనారు పోరాటము

2 దినాలలో 200 మంది జపాను సైనికులు హతులైరి

విమాన పోరాటములు

వాషింగటను, జనవరి 25:—

జనవరి 22 వ తేదీని, జనవరి 23 వ తేదీని సాలమను దీవులలో గ్వెడాలుకెనారు వద్ద జరిగిన పోరాటములో 200 మంది జపాను సైనికులు హతులైరి. అమెరికనులు ముఖ్యప్రదేశము ఒకటి పట్టుకొనిరి.

పార్టులాండు దీవిప్రాంతములో ఒక శత్రు డెస్ట్రాయరు నావ మీదను, సరకుల నావ మీదను మిత్ర విమానాలు బాంబులు వేయుటవల్ల ఆ నావలకు నష్టము కలిగెను.

గ్వెడాలు కెనారు దీవిలో 6 ముఖ్యమైన మిట్ట ప్రదేశాలను అమెరికనులు పట్టుకొనిరి అనుట జపానువారి సామగ్రులను కూడా విశేషముగా అమెరికనులు వశపరచుకొనిరి. కొకుంబోనా అనే ప్రదేశము అమెరికను వశమైనది.

న్యూజార్జియా దీవులలో చేరిన కొలంబాంగు ప్రాంతముమీద అమెరికను విమానాలు నిన్న మొన్న బాంబులు వేసెను. అచటి జపానుసైనిక మకాము యావత్తు పూర్తిగా ధ్వంసమైనది

ఇండియాపై జపానుదాడి

కాశీనగరమునకు అపాయం

యు. పి. గవర్నరు హెచ్చరిక

లక్నో, జనవరి 25:—

నేడు కాశీలో ఏ. ఆర్. పి. దళము వారి సమావేశము జరిగినది. సంయుక్తరాష్ట్రముల గవర్నరు సర్ మారిసు హాల్స్టెటు గారు సభలో నిటుల తెలిపిరి.

"సైనిక విషయములలో నేను ప్రవీణుడనని నేను నటించుటలేదుగాని పసిఫికుసముద్రములోని దీవులలోనుండి జపానుసేనలను మిత్రమండలి సేనలు తరిమివేయగలిగిన యడల అపుడు జపానువారు యిండియా మీదికి యుద్ధమునకు వచ్చుటకు తమ సేనలనన్నిటిని యిండియా సమీపమున కేంద్రీకరించెదరని యెనేను తలచుచున్నాను. జపానువారిటుల చేసినచో చివరకు జపానువారికే పరాజయము కలుగుట నిశ్చయము. కాని యీలోగా యీ యుద్ధములో యిండియాలోని ప్రజలలో చాలమంది చనిపోయెదరు. వారి బంధువులు దుఃఖపడెదరు. ప్రజలకు కష్టములు చాల అధికమగును. ప్రజలందరును చేతనూడ్చి పనిచేయవలసిన అవసరము కూడ కలుగును.

కాశికి అపాయం

సంయుక్తరాష్ట్రములలోని అన్ని పట్టణములకంటెను కాశీనగరమే శత్రువులకు మిక్కిలి చేరువగానున్నది. తూర్పుదేశముల నుండి పారిపోయి వచ్చినవారు మిక్కిలి హెచ్చుమంది కాశీనగరమునకే విధిగా వచ్చెదరు. మనకు విజయము కలుగువరకును యీ అపాయము పూర్తిగా తొలగువరకును ఏ. ఆర్. పి. దళమువారు నిరంతరమును డ్రైయినింగును పొందుతూనే వుండవలెను.

జపానువారు క్రూరులు

జర్మనులే చాలక్రూరులు. జపానువారు వారికంటెను మిక్కిలి క్రూరులు. కాశీనగరము హిందూమతమునకు ముఖ్యస్థానము గనుక జపానువారు కాశీనగరముమీద దాడి సలుపుట చాల సహజమే. అందువలన కలిగెడు కష్టములను తప్పించుకొనుటకు నగరములోని ప్రజలందరును సిద్ధముగా నుండవలెను. నేనును, నాదొరతనమువారును మీకు శక్తి వంచనలేకుండ సహాయము చేసెదము. ముఖ్యముగా పనిచేయవలసినవారు నగరవాసులే గనుక తమకుటుంబములను రక్షించుకొనుటకు ప్రజలందరును యెల్లప్పుడును సిద్ధముగా నుండురనియే నేను నమ్ముచున్నాను.

ఉత్తరహూపేలో తీవ్ర పోరాటం

చుంకింగ్, జనవరి 25:—

ఉత్తరహూపేలో హాంకో ఆన్లుకై లోపుకు ఉత్తరమున తీవ్రపోరాటంసాగుచున్నట్లును యీ జిల్లాలో 14 నార్లక్రితం చైనీయులు తీవ్ర సమరము ప్రారంభించినట్లును చైనీయ ప్రకటన వెలువడుచున్నది. సంగ్ షుషీను పంథాలో సన్యాస్సీనులమీద ఏకసమయమున దాడులు జరుపబడెను. మంథాలోవర్గ చైనీయుల ప్రయత్నములు కొంత ఫలము దాల్చెను.

ఉత్తరహూపేలో యితర చైనీయదళాలు సుచియాటన్‌లోనుసుయిషీన్ వద్దనుయున్న జపానీయులపై దెబ్బతీసెను.

చైనీయులు చెకోను సియాకోను మరికొన్ని స్థలములను తిరిగి పట్టుకొనిరి.

కాందిశీకులకు సహాయం

మద్రాసు, జనవరి 25:—

శత్రు ఆక్రమిత ప్రాంతాలనుండి శరణాగతులై వచ్చిన కాందిశీకులు మద్రాసు నగరంలో 10 వేలమంది చేరియున్నారని మద్రాసు గవర్నమెంటు ప్రకటించెను. వీరిలో చాలామంది జీవనోపాధులవై తమ జిల్లాల నుండి విడిచిపోవుటకు ఇష్టపడుటలేదు. 2,989 కుటుంబాలకు గవర్నమెంటు వారు భరణములు నిచ్చుచున్నారు.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, జనవరి 26:—		1-0 xo.
సవరను 1-కి	(టోపు ధర)	48-10-0
సవరను 1-కి	(చిల్లర ధర)	48-12-0
పెట్లా బంగారు	(తులం)	66 3-0
గోల్డు మూసా తులము 1-కి		65-10-0
సీమ వెండి తులము 100-కి	(రెడి)	101-4-0
వెండి తులం 1-కి		1-0-3

కావలెను

ఏ రకము డీసెల్ ఆయిల్ ట్రక్కులైనను కావలెను. పైరు స్థితి, ఎంత తక్కువ ఖరీదుకు అమ్మబడునవి తెలుపుచు వ్రాసికొనుడు. పో. బా. 79, ఢిల్లీ.

పెండరులు

తూర్పుగోదావరి జిల్లాబోర్డు వారి రోడ్లు సంరక్షణ పనులకు 1943-44 సం॥ కు పిలువేసిన టెండర్లు కాకినాడలోని జిల్లాబోర్డు యింజనీరుగారి ఆఫీసులో 2-2-43 తేదీ సాయంత్రము 4 గం॥వరకు తీసుకొనబడును. టెండరు కాగితములు తదితర విషయములను గురించి యే దినమున సైనను జిల్లాబోర్డు యింజనీరుగారి ఆఫీసు పనిచేయు కాలమందు తెలిసికొనవచ్చును.

కాకినాడ, 22-1-43. | బి. నారాయణమూర్తి, తూ॥గో॥ జిల్లాబోర్డు యింజనీరు.

FREE!! Gold Talisman (Govt. Registered) given by a sage in the palace of a Maharaja. Infallibly cures any disease and fulfils all desires. SHAKTI BHANDAR (Estd. 1928) P. O. Auliabad (Sylhet) Assam.

వాషింగ్ సోడా - టీ.
సోడా 112 పా॥ రూ. 20. టీ, పా॥ 1-కి రూ. 0-12-0. శాంపిలు ఉచితము.
GENERAL TRADING CO., Ali Umer St., Bombay 3.

మహా సూర్యావర్తి
పైత్యరోగాలకు మంచిది
తు॥ 1-కి రు. 5.
ఆర్వరసాయనశాల, ముక్త్యాల.

కీ॥ శే॥ కాశీనాథుని
నాగేశ్వరరావుగారు
వేకా తాత్పర్య విశేషార్థ వివరణ సారాంశ సహితముగా రచియించిన
శ్రీమద్భగవద్గీత
(తృతీయ ముద్రణము)
కద్దరుపైండు వెల రూ. 2-0-0.
ప్యాకింగు పోస్టేజీతోసహా రు 2-5-0 పంపిన కాపీని అన్ రిజిష్టర్డు ద్వారా పంపబడును. వి. పి. ద్వారా పంపబడవు.
వలయువారు:
ఆంధ్ర గ్రంథమాల,
పోస్టు బాక్సు నెం. 212, మద్రాస్.

స్త్రీలకు ఆరోగ్యమును సౌఖ్యజీవనమును
ముట్టు నొప్పి, క్రమము తప్పి బహిష్టు అగుట, తెలుపు, ఎరుపు, హిస్టీరియా నివారణ అగుటకు
శాంతిలతోష
శాంతికుటీరం, తణుకు పశ్చిమగోదావరి జిల్లా.
సోల్ ఏజంట్సు:
శ్రీ కృష్ణా జనరల్ స్టోర్సు, తణుకు

ఇండియన్ బ్యాంక్, లిమిటెడ్.
నోటీసు
బ్యాంకు కాతాదారులకు యిదుమూలముగా తెలియజేయునదేమనగా 1943 సం॥ ఫిబ్రవరి 1-వ తేదీ లగాయతు కరంటు అకౌంట్లపైన వడ్డీ యిదివరలో ప్రకటించినట్లు మొదటి అర్ధసంవత్సరమునకు (జనవరినుంచి జూన్ వరకు) సంవత్సరానికి ½% చొప్పున మిగతా అర్ధసంవత్సరానికి (జూలైనుంచి డిసెంబరువరకు) సంవత్సరానికి ¼% చొప్పున గాక సంవత్సరము పొడుగునా ¼% చొప్పున ఒకే మాదిరి యివ్వబడును.
(బోర్డువారి అనుమతిని)
మద్రాసు, 1943 జనవరి 25 } ఎన్. గోపాలు అయ్యర్, కార్యదర్శి.

చిల్లరకై సోదాలు

జప్తులు, అరెస్టులు, కేసులు

చట్టానికి విరుద్ధంగ సరకులను నిలవచేసినవారిపై చర్యలు

(మా విలేఖరులవద్దనుండి)

విశాఖపట్నం, జనవరి 22:—

స్థానిక పోలీస్ సర్కిల్, సబ్ యిన స్పెక్టర్లు నిన్న మధ్యాహ్నం పోలీసు బందోబస్తుతోను, స్పెషల్ బ్రాంచి సి. ఐ. డి. వారితోను ఈ పురమందలి బియ్యంకొట్లను కిరాణా దుకాణములను చాలాభాగం అకస్మాత్తుగా సోదాచేసి పిచ్చుశేర్లను, తూకము తక్కువ ఉన్న రాళ్లనుకొన్నిచోట్ల పట్టుకొని వాటిని ఉపయోగించిన వర్తకులపై కేసులు పెట్టినట్లు తెలియుచున్నది.

భీమునిపట్నంలో చిల్లరనాణెములకై సోదాలు

భీమునిపట్నం పోలీసు సబ్ యిన స్పెక్టరు చిల్లర నాణెముల కొరకు సంతపేట గ్రామంలో ఒక యింటిని సోదాచేసి రు 24-0-10 ల చిల్లరను, 18-1-43 వ తేదీని రామాడ గ్రామంలో దుకాణమును సోదా చేసి రు 18-9-1 లు చిల్లరను పట్టుకొని డిఫెన్సు ఆఫ్ ఇండియా ఆక్టు సెక్షను 90 (2) డి క్రింద కేసులు రిజిష్టరు చేసినట్లు తెలియుచున్నది.

భీమునిపట్నం పోలీసు సబ్ యిన స్పెక్టరు భీమునిపట్నంలోని దుకాణములకు జెళ్లి అగ్గిపెట్టెలను పైకి తీయించి ప్రభుత్వము చే నిర్ణయింపబడిన ధరలకు దగ్గరయండి పారులకు అమ్మించినట్లు తెలియుచున్నది.

గుంటూరులో అంగళ్ల సోదా

గుంటూరు, జనవరి 22:—

ఈ దినము పట్టణ పోలీసువారు గుంటూరు బ్రాడిపేట బజారులోనున్న, కొన్ని కొట్లను, ప్రాతఃకాలమున మూసివేసి, అందులోనున్న సరకులను తనిఖీచేయుచున్నారు. ఈ కొట్ల యజమానులు ఇండియా సట్టపు నిబంధనలకు వ్యతిరేకముగా సరకులను దాచియుంచి యున్నారేమో యని పోలీసువారు భావించి తనిఖీచేయుచున్నట్లు తెలియుచున్నది.

నెల్లూరులో చిల్లరకు సోదాలు

నెల్లూరు, జనవరి 22:—

నిన్న నెల్లూరు పోలీసువారు చంద్రభవన్ కాఫీహోటలును సోదాచేసి రూ 130/- చిల్లరను తీసుకొనిపోయిరి. స్టోవుహాపుసు పేటలో వర్తకుల యిండ్లలోను, సాపులలోను సోదాచేసి ఈ 1250 రాగి దమ్మిడీలను, మరియొక సైప్యని అంగడిలో 563 కానులను పోలీసువారు వశపరుచుకొనిరి. లైసెన్సు లేకుండా యుంచుకొనియున్న 5 గ్రోసులు నిప్పుపెట్టెలను, తొమ్మిదిరీముల కాగితములను పోలీసువారు వశపరుచుకొనిరి.

చిల్లర యుంచుకొన్నందుకు కేసు

పెనుకొండ, జనవరి 21:—

ఈ తాలూకా సోమందేపల్లి గ్రామంలో ఒక వ్యాపారస్తుడు తన వ్యాపారమునకు కావలసినదానికంటె యెక్కువగా చిల్లర యుంచుకొన్నందునను, ఒక రూపాయకు 0-2-0 ప్రకారం కమిషను తీసుకొని, చిల్లర యిచ్చుచున్నందునను, యీ యూరిపోలీసుసర్కిల్ ఇన్ స్పెక్టరు, సబ్ ఇన్ స్పెక్టరు ఆ అంగడి సోదాచేసి 685 కానులను నికల్ రెండు ఆణాలు 2, ఆణాలు 4 నును, 2 రూపాయలనోట్లను, 3 రూపాయల నాణెములను వశపరచుకొనిరి. ఈ వర్తకునిపై దేశరక్షణ చట్టంక్రింద కేసు దాఖలుచేయబడినది.

తాడేపల్లిగూడెంనుండి ధాన్యం ఎగుమతి

భీమవరము, జనవరి 23:—

గత పదిహేనుదినాల్లో యీచటినుండి కోయంబత్తూరుకు 1714 టన్నుల ధాన్యం, విశాఖపట్నం, మద్రాసు, నీలగిరి, కొచ్చిన్ మున్నగు స్థలాలకు 3028 టన్నుల బియ్యం ఎగుమతిఅయ్యెను. (టన్ను సుమారు 3½ బస్తాలు).

యీ సంవత్సరం జిల్లాలో పంటలు, ప్రభుత్వపు అధికసస్యోత్పత్తి ప్రణాళిక తాలూకు ప్రదేశాలు మొత్తం అంతా యిదివరకన్న ఎక్కువపండెను. కొన్ని తాలూకాల్లో ఒక్క గొంగళిరకం జబ్బుతప్ప పంటలకు మరేహానిలేదు.

కోళ్లకు ఒక విధమైన వ్యాధి తగిలింది. కోళ్లు విపరీతంగా చస్తున్నాయి.

నంద్యాలలో బీదలకు ధాన్యాలసప్లయి ఏర్పాటులు

నంద్యాల, జనవరి 23:—

యీచట ఆహారధాన్యపు సమస్య నానాటికి విషమించుచున్నది. ధాన్యపు డిపోకడ జొన్నలకై ప్రజలు ప్రతిరోజూ అమితముగా గూడుచు గలభా ఎక్కువగుచుండుటచే పోలీసువారు హాజరుగాయుండి శాంతి భద్రతలగాపాడవలసివచ్చుచున్నది. జబ్బుగా ముందుకు తోసుకొని వెళ్లువారలకు దప్ప యితరులు ధాన్యమునకై చేచియుండి కడవరకును లభింపక నిరాశతో యిండ్లకు దిరిగి వెళ్లవలసివచ్చుచున్నది.

నంద్యాలలో చిల్లర స్వాధీనం

నంద్యాల, జనవరి 23:—

స్థానిక పోలీసువారు గురువారం రోజున యీచటి రెండు అంగళ్లను, చిల్లరనాణెముల దాచి కమీషనుగొనుచుండిరను అనుమానముపై సోదాచేసి దాదాపు రు. 70/-ల చిల్లర నాణెములను స్వాధీనపర్చుకొనిరి. చిల్లర దాచినందులకై వారిపై అధికారుల చర్య గైకొందురని తెలియనగుచున్నది.

భీమవరంలో ఆహారపదార్థాల ధరల నిర్ణయం

భీమవరం, జనవరి 23:—

భీమవరం ఆహారపదార్థముల ధరల నిర్ణయ సంఘము, భీమవరం డిస్ట్రిక్టు కలెక్టర్ శ్రీ బి.వి. శేషగిరిరావు నాయుడుగారి అధ్యక్షతను సమావేశమై, పంచదార తదితర ఆహార పదార్థములయొక్క ధరలను కొలదిగా పెంపుచేయుటకునూ, పిబ్రవరినుండి, చవుకబియ్యం డిపోఒకటి స్థాపించుటకును, తీర్మానించినారు. ఈ చవుక బియ్యము డిపోలో రూపాయికి 7 సేర్ల బియ్యంచొప్పున బీదలకు విక్రయం అయేలాగు యేర్పాటు చేస్తారని తెలియుచున్నది.

కవిరాజు స్మారకనిధి

కార్యదర్శి విజ్ఞప్తి

తెనాలి, జనవరి 24:—

త్రిపురనేని స్మారకసంఘ కార్యదర్శి ఈక్రింది విజ్ఞప్తి ప్రకటించుచున్నారు:—

శ్రీమత్కవిరాజ త్రిపురనేని రామస్వామి చౌదరిగారి ఆశుప్రచారార్థమునూ, వారి పేరు చిరస్థాయిగా నుండులాగున తగిన స్మారకచిహ్నములను నెలకొల్పుటకునూ, షుమారు రు 50,000 లకు తక్కువగాని "స్మారకనిధి"ని వసూలుచేయుటకు, 'త్రిపురనేని స్మారకసంఘము' నేర్పరుపబడినది.

కళాభిమానులు, సంఘసంస్కార ప్రియులు, చౌదరిగారి అనుచరులు, తమశక్తికొలది యీస్మారకనిధికి, తగిన సహాయము చేయుదురని ఈసంఘంవారు వినయపూర్వకముగ ప్రార్థించుచున్నారు.

స్మారకసంచిక

చౌదరిగారి కవిత్వమునుగురించి, వారి జీవితవిశేషములనుగురించిన గద్య పద్యాత్మకమైన "స్మారక సంచిక"ను ప్రచురింపనిర్ణయించబడినది. కాన, ఆంధ్రదేశములోని రచయితలందరూ, యీసంచికకు తమ వ్యాసములను ఫిబ్రవరి 10 వ తేదీలోగా పంప ప్రార్థితులు.

కార్యవర్గం

"కవిరాజు స్మారకనిధి సంఘము" నకు గోగినేని రంగనాయకులుగారు అధ్యక్షులుగను, ఆవుల గోపాలకృష్ణమూర్తిగారు ప్రచురణ కార్యదర్శిగను, దేవబత్తిని రత్తయ్యగారు కోశాధిపతిగను, తాళ్లూరి సుబ్బయ్యగారు ప్రచారకార్యదర్శిగను ఎన్నుకొనబడిరి.

27-1-43 బుధవారం కీ॥ శే॥ కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరిగారికి కర్మకాండలు పూర్తి చేయబడును. ఆ రోజు స్మారకనిధి సంఘ సమావేశము జరుగును.

హైస్కూళ్లలో సంస్కృతతరగతులరద్దు

గుంటూరుజిల్లాబోర్డు స్పెషలు ఆఫీసరు నిర్ణయం

(స్వకీయవిలేఖరి)

చీరాల, జనవరి 21:—

గుంటూరు జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసరుగారు, జిల్లాబోర్డు హైస్కూళ్ల ప్రధానోపాధ్యాయులకు ఒక వుత్తరువును పంపిరి గుంటూరు జిల్లాబోర్డుయొక్క ఆర్థికపరిస్థితులు చక్కబరచుటకుగాను గుంటూరు జిల్లాబోర్డు హైస్కూళ్లలో, (దుగ్గిరాల బాపట్ల హైస్కూళ్లలో తప్ప) రాబోయే సంవత్సరమునుండి సంస్కృత తరగతులు తీసివేయబడుననియూ, సంస్కృతవిద్య అభ్యసింపగోరు విద్యార్థులను వేరే ఏర్పాటు చేసుకొనుటకు వారికి తెలుపమని ఆ ఆర్డరులో తెలుపబడెను.

ఈ వూరి హైస్కూలులోని సంస్కృతపండితునకు 15-4-1943 తేదీనుండి వారి నౌకరు అక్కరలేదని నోటీసు మొన్న జారీచేసినారు. దీనివలన ఈ జిల్లాబోర్డు స్కూళ్లలో చాలాకాలము సర్వీసు గలిగిన సుమారు 10 మంది సంస్కృత పండితులు నిరుద్యోగులయ్యెదరని తెలియుచున్నది.

నత్తిగా మాట్లాడువారు

నత్తిగా ముందుకు తోసుకొని వెళ్లువారలకు దప్ప యితరులు ధాన్యమునకై చేచియుండి కడవరకును లభింపక నిరాశతో యిండ్లకు దిరిగి వెళ్లవలసివచ్చుచున్నది.

నంద్యాలలో చిల్లర స్వాధీనం

నంద్యాల, జనవరి 23:—

స్థానిక పోలీసువారు గురువారం రోజున యీచటి రెండు అంగళ్లను, చిల్లరనాణెముల దాచి కమీషనుగొనుచుండిరను అనుమానముపై సోదాచేసి దాదాపు రు. 70/-ల చిల్లర నాణెములను స్వాధీనపర్చుకొనిరి. చిల్లర దాచినందులకై వారిపై అధికారుల చర్య గైకొందురని తెలియనగుచున్నది.

భీమవరంలో ఆహారపదార్థాల ధరల నిర్ణయం

భీమవరం, జనవరి 23:—

భీమవరం ఆహారపదార్థముల ధరల నిర్ణయ సంఘము, భీమవరం డిస్ట్రిక్టు కలెక్టర్ శ్రీ బి.వి. శేషగిరిరావు నాయుడుగారి అధ్యక్షతను సమావేశమై, పంచదార తదితర ఆహార పదార్థములయొక్క ధరలను కొలదిగా పెంపుచేయుటకునూ, పిబ్రవరినుండి, చవుకబియ్యం డిపోఒకటి స్థాపించుటకును, తీర్మానించినారు. ఈ చవుక బియ్యము డిపోలో రూపాయికి 7 సేర్ల బియ్యంచొప్పున బీదలకు విక్రయం అయేలాగు యేర్పాటు చేస్తారని తెలియుచున్నది.

బుర్రకథ చెప్పినవారి అరెస్టు

శ్రీ కొండ వెంకటప్పయ్యగారి అరోగ్యం

(మా విలేఖరులవద్దనుండి)

సత్తెనపల్లి, జనవరి 24:—

సత్తెనపల్లి తాలూకా పేట్పూరు గ్రామంలో మొన్నటిదినం రషియా జర్మనీ యుద్ధం బుర్రకథ చెప్పుచున్న రామకోటి, షేక్ మీరా, షేక్ పాషా, ఆనుంటి నరసింహరావుగార్లను పోలీసువారు అరెస్టుచేసి సబ్ జెయిలునం దుంచిరి.

భీమవరంలో సామ్యవాదులఅరెస్టులు

భీమవరం, జనవరి 23:—

పోలీసువారికి గత నాల్గయిదుసంవత్సరాలనుండి దొరకకున్న కొందరు ప్రముఖ సామ్యవాదులు ఇటీవల అరెస్టుకాబడిరి. యిచటి సబుజైలులో ఉద్దరాజు రామరాజు (రామం), పరకాల పట్టాభిరామారావు, చిలుకూరి సుబ్బారావు, పెన్మెత్స సుబ్బరాజు గార్లు రిమాండులో నుంచబడిరి.

శ్రీ కనిగొళ్ల జనార్దన గుప్తగారి అరెస్టు

ఏలూరు, జనవరి 24:—

ఈ పురవర్తక ప్రముఖులలో నొకరైన శ్రీ కనిగొళ్ల జనార్దన గుప్తగారు గత రాత్రి డిఫెన్సు రూల్సుక్రింద అరెస్టు చేయబడిరి.

శ్రీ దుగ్గిరాల రాజశేఖరరావుగారి అరెస్టు

ఏలూరు, జనవరి 23:—

ఈ పురమందలి కాంగ్రెసుప్రముఖులలో నొకరైన శ్రీ దుగ్గిరాల రాజశేఖరరావుగారు, నేటిమధ్యాహ్నము డిఫెన్సు రూలు 127 క్రింద అరెస్టు చేయబడిరి.

శ్రీ కొండ వెంకటప్పయ్యగారి అరోగ్యం

గుంటూరు, జనవరి 25:—

కారాగృహమునుండి విడుదలచేయబడిన శ్రీ కొండ వెంకటప్పయ్యగారు గుంటూరు చేరిరి. వీరిఅరోగ్యం కొంచం నెమ్మదిగ వున్నది.

అవనిగడ్డలో అరెస్టులు

అవనిగడ్డ, జనవరి 26:—

నేడు అవనిగడ్డలో అయిదుగురు విద్యార్థులను (స్వాతంత్ర్యదినము) పోలీసువారు అరెస్టుచేసిరి.

టర్కీ రాయబారవర్గానికి ఆహ్వానము

ఆంధ్రరాష్ట్రపత్రికారచయితల సంఘతీర్మానం

ఏలూరు, జనవరి 24:—

ఆంధ్రరాష్ట్ర పత్రికారచయితల సంఘ కార్యవర్గంవారు నిన్నటిదినం శ్రీయస్. వి. సుబ్బారావుగారి అధ్యక్షతను సమావేశమై భారతదేశమునకు వచ్చిన టర్కీ పత్రికా ప్రతినిధులకు స్వాగతమిచ్చుచు వారు ఆంధ్రదేశంలో పర్యటన మొనర్ప ఆహ్వానము పంపతీర్మానించిరి.

భారతీయ పత్రికల నధిక్షేపించుచు డా॥ అంబేద్కరుగారు చెప్పిన మాట నిరసించుచు, పత్రికలకు ప్రభుత్వమునకు ఏర్పడిన తగాదా తృప్తికరంగ పరిష్కారమైనందుకు సంతోషం తెలుపుచు పత్రికలకు కాగితం కోటాను ఇంకను తగ్గించుటకై ప్రభుత్వము గావించుకొనిన నిర్ణయానికి అసమ్మతి తెలుపుచు తీర్మానాలు చేయబడెను. (స్వ. వి.)

అనంతపురం మునిసిపాలిటీ

అనంతపురం, జనవరి 22:—

అనంతపురం మునిసిపాలిటీవారు ఖాళీయుండు ఇండ్ల స్థలములపై వాటి కిమ్మనుచు బట్టి పన్ను విధించుటకు ఇదివరలో తీర్మానించియుండిరి. ఆ తీర్మానముపై కొన్ని ఆక్షేపణలు వచ్చియుండుటచే వాటిని విచారించి రిపోర్టు చేయుటకుగాను మొన్న సాయంకాలము జరిగిన సమావేశములో ఒక కమిటీని ఏర్పరచిరి. (స్వ. వి.)

గుంటూరులో కుసుమహారనాథ ఉత్సవము

గుంటూరు, జనవరి 25:—

గుంటూరు పురమునందలి గుంటూరు చలమయ్యగారి సత్ర ఆవరణయందు శ్రీ కుసుమహారనాథ ఆనందమేళోత్సవమును 1943 సం॥ జనవరి నెల 29, 30, 31 తేదులందు రాత్రింబవళ్లు విరామము లేకుండ జరుపుటకై నిశ్చయింపబడినది.

ప్రభుత్వోద్యోగులకు కరువు అలవెన్సులు

మదరాసు, జనవరి 26:—

వస్తువుల ధరలు పెరిగినందున ఇండియా ప్రభుత్వోద్యోగులకు కరువు అలవెన్సులు పెంచుటకు నిశ్చయించిరను వార్త ననుసరించి, మదరాసు ప్రభుత్వవర్గములందు విచారింపగ, యీ రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు గూడ అలవెన్సు యెక్కువచేయుటగూర్చి యికముందు నిర్ణయించబడు విచారింపబడునేమో గాని యిప్పటికేమి విచారణలో లేదనియు తెలియవచ్చెను.

ఆంధ్ర విద్యార్థి విజ్ఞానోత్సవము

మద్రాసు, జనవరి 26:—

శ్రీ ఏ. వి. రాజమన్నారుగారి అధ్యక్షతను నోఖిలే హాలులో జరిగిన సభలో నిన్న సాయంకాలముతో ఆంధ్ర విద్యార్థి విజ్ఞానోత్సవాలు ముగిసినవి. అధ్యక్షులు విద్యార్థులకు పరభాషా వ్యామోహము పోవాలని ఆంధ్ర విజ్ఞానము కోసమే ఆంధ్ర రాష్ట్రము కావాలని అన్నారు. శ్రీ సి. కొండయ్య, తోట లక్ష్మయ్యగార్ల అభినందనాలతో సభ ముగిసింది. పోటీలలో నెగ్గిన వారికి బహుమతు లిచ్చారు.

ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్, మచిలీపట్టణము.

ప్రకటన

పశ్చిమగోదావరిజిల్లా, తణుకుతాలూకా పెరమంత్ర గ్రామ కాపురస్తులు, ముదునూరి కనకరాజు అనువారు, మా కంపెనీకి ఏజెంటుగా పనిచేయుచూ, పట్టాదార్లనుండియూ, భీమా దరఖాస్తుదారుల నుండియూ, ప్రీమియముల క్రింద, ఎడ్వాన్సుల క్రింద, తాను వసూలుచేసియున్న పైకమును మాకు చెల్లించనట్లు మా నోటీసులోనికి వచ్చియున్నందున, వీరి ఏజెన్సీని రద్దుచేయవలసినది. ఇంతటితోడి వీరికి మా కంపెనీతో ఎట్టి సంబంధములేదు. కాబట్టి, వీరితో మా పట్టాదార్లుగాని, క్రొత్తగా భీమాచేయవలసిన దరఖాస్తుదార్లుగాని, యింతటితోడి ఎచ్చరికగాను వ్యవహరించకూడదని హెచ్చరించుచున్నాము. అట్లు వ్యవహరించే యెడల అందువలన కలిగే కష్టనష్టములకు మాకు ఏలాటి బాధ్యత యుండనేరదని యిందు మూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు,
యర్రమిల్లి మంగయ్య, బి. ఏ. బి. ఎల్.,
కార్యదర్శి
ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

మచిలీపట్టణం,
21-1-43.

ఉచితము! ఉచితము! ఉచితము!



6 గుళ్ల రివాల్వర్లు
లైసెన్సు అవసరము లేదు

ఆటోమాటిక్ రిపీటర్

దొంగలను, అడవిమృగములను బెదిరించు ఆటోమాటిక్ రిపీటరు. ఎట్టికష్టము లేక 5 పర్యాయములు ప్రేలును, నిజమైన రివాల్వరువలె బ్రహ్మాండమైన ధ్వనిచేయును, ప్రేల్చుప్పుడు రవ్వలువచ్చును. అడవిమృగములను, పక్షులను బెదిరించుటకుపయోగపడును లైసెన్సు అవసరములేదు. ఉచితముగా 35 గుళ్లతోసహా నెం. 7777 వెల రు. 4/8/- ఉచితముగా 45 గుళ్లతో నెం. 8888 వెల రు. 5/13/- ఉచితముగా 55 గుళ్లతో నెం 9949 వెల రు. 6/8/- వేరే వెయ్యిగుళ్లు రు. 1/- బెల్టుకేసు రు 1/8/- మూడు అ 6 పోస్టేజి అధికము.

ఉచితము: ప్రతి పిస్టలులోను మా లండన్ న్యూస్లెటర్లు ఒక తులం, ఒక ఫ్రెంచి న్యూస్లెటరేతరిడియోరం ఉచితంగా యివ్వబడును. ఒకేసారి రెండు పిస్టలులను కొనువారికి మూడు ఫ్రెంచి "న్యూటో" రిస్టవాచీలు, 3 నుబములు లండన్ న్యూస్లెట్లు, పోస్టేజి ఉచితము. 1 (2-58)

AMERICAN PISTOL SUPPLIERS
LAHORE. (A. Pt. M.) P.B. 232.



ఎద్దుల బండ్లు

షుమారు 2 శతాబ్దులక్రిందట చాల దేశములవారు వారికి కావలసిన సామాగ్రిని ఎద్దులబండ్లమీద వేసికొని అమెరికా సంయుక్తరాష్ట్రములలోని ఫర్జిన్ వెస్టుకు చెల్లెడివారు. చెమ్మటలు కారుకుంటూ భయకంపితులై వారి అవసరములకు స్వాభావిక పరిస్థితులకు లోబడియున్నారు. సమాజంలో ప్రతి వ్యక్తి స్వతంత్రంగా ఉండునట్లు చేయుటకు ఈ క్రొత్తి ప్రపంచంలోని జనులు ప్రథమంగా కృషి చేసిరి.

వ్యక్తిస్వాతంత్ర్య, మానవస్వేచ్ఛలను రక్షించుటకు పూనుకొనినట్లు వారి అధ్యక్షులద్వారా ప్రకటించినవారు ఈ అమెరికా దేశీయులే.



మానవ స్వాతంత్ర్యముకొరకై పోరాడుటకు యునైటెడ్ స్టేట్సు వారి సైనికబలమును ఇంకియాకు పంపియున్నది. మానవులను బానిసలగా చేయుటకు ప్రయత్నించుచున్న వారి నందరిని అణగద్రొక్కుటకు కంకణము కట్టుకొన్నది.

అమెరికా మానవ స్వేచ్ఛకై పోరాడుచున్నది

యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికావారి ప్రకటన.

గర్భనోల్ (రిజిష్టర్డు)

గర్భాశయ సంబంధమైన జబ్బుల కన్నిటికి శ్రేష్ఠమైన ఔషధము. కేలకొలది డాక్టర్లకును, వ్యాధిగ్రస్థులకును తృప్తిగలిగించినది. ఒకసారి ఉపయోగించినచో దీనిగుణమును తెలుసుకొందురు. కొమిస్టు లందరివద్ద దొరకును.

విజయ ఫార్మసీ, తిరుచూరు.
VIJAYA PHARMACY, TRICHUR.

"జెనెవా"



- నీరులోనికి పోదు.
- క్రిందపడినను పనిచేయుచుండును.
- విద్యుచ్ఛక్తి యున్న తావులలోగూడ పని చేయును.
- లోనికి గాలిపోదు.

క్రోనోగ్రాఫ్ మెకానిజంగల ఉత్ప్రత్యేకరకపు నాణ్యమైన చేతిగడియారాలు, మిరాటరీవారికి, ఇంజనీర్లకు, డాక్టర్లకు, వైమానికులకు మిక్కిలి ఉపయోగకరమైనవి.

నాణ్యమైన రకము
స్విస్‌వారిచే తయారుచేయబడినవి.
కేలేని లివర్
15 వజ్రములు అమర్చబడినవి.

క్రోనోగ్రాఫ్, మాయని ఉక్కు, 16 వజ్రములు (ఏవియేషన్) రూ. 250/-
మాయని ఉక్కు, 15 వజ్రములు, సెంటర్ సెకండ్లు గలది. (మెరుస్తువుండు డయలు) రూ. 230/-
మాయని ఉక్కు, 15 వజ్రములు, సెంటర్ సెకండ్లు లేనిది (మెరుస్తువుండు డయలు) రూ 200/-

4 సం॥లు గ్యారంటీ.

దొరకు చోటు:

జలాల్ అండ్ సన్సు
46 (ఎ), రతన్‌బజారు, మద్రాసు.

బ్రాంచీలు:— అబిడ్ రోడ్డు, హైదరాబాదు (డక్కన్). మౌంటురోడ్డు, మద్రాసు. హడ్‌సన్ పేట, కంటీపరం.

అహమదాబాదులో అల్లరులు

(*)

పోలీసులమీద ద్రావకం చల్లబడెను

(అసోసియేటెడ్ ప్రెస్)

అహమదాబాదు, జనవరి 25:— అహమదాబాదులో ఒకవీధిలో కొందరు ప్రజలు నేడు పోలీసువారిమీద ద్రావకము చల్లిరి. రాళ్లనువిసరిరి. ఒక కానిస్టేబులు గాయములు తగిలెను. ఇతడు ఎక్సయిజు శాఖకు చేరినవాడు.

మరిఒకవీధిలో నున్న మునిసిపాలిటీవారి మార్కెటు మేనేజరుమీద కొందరు ద్రావకమును చల్లిరి. అతనికికూడా గాయములు తగిలెను.

మరియొకవీధిలో బాలికలు ఊరేగింపును జరిపిరి గాని పోలీసువారు రాగానే ఆబాలికలు పారిపోయిరి.

మరి మూడువీధులలో కూడా పోలీసువారిమీద రాళ్లను విసరిరి గాని యెవరికిని గాయములు తగులలేదు.

సెమన్సుకోర్టుకు యెదుటనున్న టపాపెట్టెలో యెవరో మండుతున్న గుడ్డను వేసిరి. దానిలోని వుత్తరములలో కొన్ని కాలిపోయినవి.

అసాములో యిళ్లసోదాలు-అరెస్టులు

అసాములో నాగాంగు జిల్లాలో చాలచోట్ల పోలీసువారు గత ఆరు రోజులలోను చాలయిళ్లను సోదాచేసిరి.

గ్రామకరణాల ధనం దోపిడిచేయబడుట

హుబ్లీ, జనవరి 25:— బెలగాంజిల్లాలో హుంగుట్టేనుండి యిద్దరు గ్రామకరణములు కొంతధనమును తీసుకొని బైసికిలుబళ్లమీద తాలూకాకచేరికి (ట్రెజరీ) వెళ్లుచుండగా దారిలో కొందరు వారిని కొట్టి ఆ ధనమును తీసుకొని పారిపోసాగిరి. వారు కేకలువేయగా దరిదాపు గ్రామముల ప్రజలువచ్చి దొంగలనుతరిమి వారిలో ఒకనిని పట్టుకొనిరి.

పాఠశాలను తగులబెట్టినందుకు శిక్ష

హుబ్లీ జిల్లాలో జబంఖండి పట్టణములో కొందరు విద్యార్థులు ఒక ప్రయిమరీ పాఠశాలను తగులబెట్టిరి. పోలీసువారు వీరిమీద కేసుచేసిరి. మేజస్ట్రేటు ముద్దాయిలలో ఆరుగురికి చెరి రెండేళ్లు కఠినశిక్ష వేసెను.

కరాచిలో విప్లవజట్టు కేంద్రము

(:)

పోలీసు సోదాలో బాంబులు తయారుచేయు వస్తువులు దొరకినవి

సూటుకేసులో రివాల్వరులు

కరాచీ, జనవరి 25:— కరాచీలో బందరురోడులో ఒకయింటిలో ఒకగదిలో నిన్నను ఒకబాంబు ప్రేలినది. పోలీసువారి సోదాఫలితంగ ఇది ఒక విప్లవకారులజట్టుకు కేంద్రముగ నుండెనని తేలుచున్నది.

దీనిని బాంబులను తయారుచేయునట్టి ఫాక్టరీగా వారు వుపయోగిస్తున్నారు దీనిలో కాలేజీ విద్యార్థులు నివసిస్తున్నారు. వారిలో యిద్దరు ఆ గదిలో బాంబులను తయారుచేయుచుండగా కెమికల్సుకు మంట పోకినది. అందువల్ల పెద్దధ్వనియైనది. అది చాల దూరమున నున్నవారికికూడ వినబడెను. వీరిలో వకనికి అపాయకరములైన గాయములు తగిలినవి. అతనిని పోలీసువారు అరెస్టుచేసిరి. రెండవవాడింకను కనబడలేదు. ఆ గదిలో నున్న యితర సామానులకుగూడ మంటలు సోకినవి. ఫైరు బ్రిగేడువారువచ్చి వెంటనే మంటల నార్పేసిరి. అందువల్ల నష్టమేమియును కలుగలేదు.

బాంబులను తయారుచేయువస్తువులు

పోలీసు సూపరింటెండెంటు యితర పోలీసు వున్నతోద్యోగులును వెంటనే ఆ కట్టడమువద్దకు వచ్చిరి. ఆ గదిలోనున్న కెమికల్సును గుర్తించుటకు సయిన్సుకాలేజీ ప్రిన్సిపలునుగూడ తీసుకొని వచ్చిరి. ఆ గదిలో మిక్కిలి అపాయకరమైన రకపు బాంబు కనబడెను. అది పేలలేదు. కొన్ని తూటాలును, వక యీటెయును, బరువైన ప్రేలుడువస్తువులను తయారుచేయుటకు వుపయోగించబడునట్టి అనేకరకములైన కెమికల్సును, పెట్రోలుతో నిండియున్న మూడు టిన్నులును, యాభయి అరవయి పగిలిన సీసాలును, కొన్ని పెట్టు ట్యూబులును, కొన్ని ఖాళీ సిగరెట్టుటిన్నులును, కొన్ని ఖాళీసిరాబుడ్డును ఒకటైపురైటరును మరి పెక్కు వస్తువులునుగూడ ఆ గదిలో కనబడెను.

అక్రమ కరపత్రాలు

అక్రమకరపత్రములను సిద్ధపరచి పంచిపెట్టుటకుగూడ వీరికట్టడమును వుపయోగిస్తున్నారు. అందుకుకావలసిన పరికరములుగూడ దీనిలో కనబడెను. రెండు టైపురైటరు యంత్రములును వకడుప్లికేటరును హీలియమెజస్టీసు సర్వీసు కవర్లకట్టలును, డుప్లికేటింగుకు కావలసిన ఖాళీ తెల్లకాగితములరీములును అచ్చువేయబడిన కొన్ని బులిటిన్లును ఆ గదిలో దొరికినది. ఈ లాటి కపరులలోనే వీరు బులిటిన్లును కరాచీలో అందరికిని యిదివరకు పంపుచున్నారు.

రికార్డుపుస్తకం

ఆ గదిలో వక అక్కౌంటు పుస్తకముగూడ కనబడెను. సింధురాష్ట్రములో 1942 ఆగస్టు 9 వ తేదీనుండి నేటివరకును అరెస్టుచేయబడిన కాంగ్రెసువారందరి పూర్తిపేర్లును అడ్రెసులును దీనిలో నున్నవి. చెరసాలలో నున్న కాంగ్రెసువారి కుటుంబముల కియ్యబడుతున్న అలవెన్సుల మొత్తములుగూడ దీనిలోనున్నవి. సింధులోని కాంగ్రెసు సంఘములకు చేరిన వారిలో వకొక్కరును చేయవలసిన పనులుగూడ దీనిలో విపరముగా వ్రాయబడెను. "కరాచీలో కాలేజీలలో కనుపడుతున్న మీబిడ్డల నిటువైపని మీరు కాలేజీలకు పంపగూడదు" అని కరాచీలో కాంగ్రెసువారిలో యిద్దరికి వ్రాయబడిన వుత్తరములుగూడ ఆగదిలో కనబడెను.

అపాయకరములైన మరిమూడు బాంబులు కనబడెను. ఇవి పేలలేదు. కొన్ని హాండు గ్రనేడులు కూడ కనబడెను. ఆగదిలో కనబడి పరారి అయిన రెండవవానినిగూడ పోలీసువారు అరెస్టుచేసిరి. వక విద్యార్థుల వసతిగృహమును (హాస్టలు) కూడా పోలీసువారు సోదాచేసిరి. ఇంటరుసయిన్సు క్లాసులో చదువుచున్న నలుగురువిద్యార్థులు ఇప్పటివరకు అరెస్టుచేయబడిరి.

సూట్‌కేసులో రివాల్వరులు

నాగపూరు, జనవరి 25:— నాగపూరులో వకడు వక యింటిలోనుంచి వక పైసికిలును వక సూట్‌కేసును తీసుకొని వెలుపలకువచ్చెను. ఆ సమయమునకే వక పోలీసు కనిస్టేబు అచటికివచ్చి ఆ సూటుకేసును తెరచి చూపుమని వానిని అడిగెను. వాడు పైకిలును సూటుకేసును వదిలేసి పారిపోయెను. ఆ సూటుకేసును కనిస్టేబు తెరచి చూడగా దానిలో అయిదు రివాల్వరులును కొన్నితోటాలును ప్యూజులును కనబడెను నిన్న రాత్రి పోలీసువారు అయిదుగురిని అరెస్టుచేసిరి. వారిలో వకరియింటిలోనుండి యీమనుష్యుడు వెలుపలకు వచ్చెను. వీనిని పోలీసువారు మరి మర్నాడికూడా అరెస్టుచేసిరి.

తెనాలి సాముదాయిక జరిమానాలు

తగువిచారణ అనంతరం నిర్ణయం జరిగింది

ప్రభుత్వంవారి జబాబు

మదరాసు, జనవరి 25:— తెనాలి నివాసులపై విధింపబడిన సాముదాయిక జరిమానాల విధిజనన్యాయముగను అధికంగాను ఉన్నదని, కొందరు వర్తకులు పెద్దలు డిశంబరు 8 వ తేదీన గవర్నరుగారి అడ్జేదారు సర్ జార్జి బోసుగారికి విన్నవించుకొనిరి. దానికి ప్రత్యుత్తరంగా వారి వకీలు ఎన్. డి. వరదాచారిగారికి ప్రభుత్వంవారు జబాబుపంపుచు యీదిగువ విషయములు తెలిపిరి.

తెనాలిలో 75000 మంది నివసించుచుండగా 2500 మందిపైనే పన్ను విధింపబడెనని ఆక్షేపణగలదు. "తెనాలి జనసంఖ్య 40000 గాని 75 వేలుకాదు. సగటున యింటికి 5 గురుంటారు. అనగా 8000 కుటుంబాలా వూరులో ఉన్నన్నమాట. ప్రభుత్వోద్యోగులు, వూరలేని భూస్వాములు, యింజెయజమానులు, పన్నునుండి మినహాయించబడినవారు, ఇచ్చుకోజేనివారు పోను 2000 కుటుంబాలే మిగులును" అని ప్రభుత్వంవారు బదులు చెప్పిరి.

పన్ను విధింపబడినవాడు చెల్లించగలడా లేడా అను విషయం గమనింపకుండ నిర్ణయించిరను ఫిర్యాదికి బదులు గయిట్లు తెలిపిరి:—

రిసెన్యూ డివిజనలు ఆఫీసరుగారి పరిశీలన క్రింద ప్రత్యేకశిబ్బంది జాగ్రత్తగా విచారించి ఎవరివ్వగలరో లేదో తెలుసుకొన్న మీదటనే పన్నులు నిర్ణయింపబడెను. కుటుంబాలు యిచ్చుకోగల శక్తి, భూమి శిస్తు ఇంజెసమ్ములు, వ్యాపారం రాబడులు, అన్నిసంఖ్యలు తెలుసుకొనియే, ప్రతికుటుంబముయొక్క రాబడితెలుసుకొని, వారిచ్చుకోవలసిన పన్ను నిర్ణయించబడెను. వీలునుబట్టి శ్రద్ధతీసుకొనియే ప్రతివారి విషయము నిర్ణయించబడెను.

ఒకరికొక్కువ, ఒకరికితక్కువ విధింపుట న్యాయము కాదను ఫిర్యాదుకు బదులు గయిట్లు తెలిపిరి:— మొత్తంపై న్యాయంగనే నిర్ణయించబడెనని ప్రభుత్వంవారు తలంచుచున్నారు. ఏ ఒకరికైన న్యాయం జరుగలేదన్నచో, వారు తమరాబడిని గూర్చి సరియైన సంఖ్యలు తెలుపక దాచియుంచుట కారణమై యుండును. అన్యాయం జరిగినట్లు తెలిసినచో నివారించబడును.

"రూ 5000 పైగా యిద్దరిపైనే పన్ను విధించబడెను. వారు చెల్లించుటకు వ్యవధి యొసంగబడెను. ఈ సాముదాయిక పన్ను వసూలుచేయుటకు నిర్బంధించవలసిన అవసరమే లేకపోయెను" అని ప్రభుత్వం జబాబులో గలదు.

స్థానిక వార్తలు

ఎ. ఆర్. సి. ప్రాక్టీసు

మదరాసు, జనవరి 26:— మదరాసు నగరములో 28 వ తేదీ గురువారము అర్ధరాత్రి నుండి 29 వ తేదీ శుక్రవారము అర్ధరాత్రి లోగా ఎ ఆర్. పి. ప్రాక్టీసు అర్ధగంట సేపు జరుగును బాకాలు వూదగనే ప్రజలు రక్షణ గృహాలవద్ద నుండవలసి యుండును.

రాకపోకలు

ఇండియాలో ఫ్రెంచి ప్రదేశాలగవర్నరు పాండిచేరినుండి నిన్న చెన్నపురికి వచ్చి వెంటనే చంద్రనగరుకు వెళ్లిరి.

శ్రీ పిఠాపురం మహారాజాగారు నిన్న సాయంత్రం పిఠాపురమునకు, మిలిటరీ లెక్కల కంట్రోలరు, శ్రీ బి. సిద్ధాగారు బెంగుళూరుకు వెళ్లిరి.

కాంగ్రెసు మునిసిపలు పార్టీవారు మదరాసు కార్పొరేషను ఎన్నికకు తిరువళిక్కేణి ప్రతినిధిగ బి. జగన్నాథదాసుగారి స్థానే టి. ఎ. శ్రీనివాసరావుగారిని నిలుపనిశ్చయించిరి.

మదరాసు హైకోర్టునందు అసిస్టెంటు పబ్లికు ప్రాసిక్యూటరుని నియమించాలను హైకోర్టు సూచనను ప్రభుత్వంవారంగీకరించిరి.

స్థానిక సంస్థలకు మదరాసు ప్రభుత్వం నుండి వినోదాల పన్నుకి బదులు రావలసిన మొత్తం రూ 300 మించకుండా గల సంస్థలు, యిదివరకువలె మూడు నెలల కోసారిగాక సాలున కోసారి ఆఖరు మాసాలలో కోరవలెనని ప్రభుత్వంవారు నిశ్చయించిరి.

కీల్పాకులో నున్న ఆంగ్లులు 23 వ తేదీన సమావేశమయి ఆంధ్ర సాహిత్య మండలి స్థాపించాలని నిశ్చయించిరి.

రూపాయి నోటును నిరాకరించుట

వేయి రూపాయల జరిమానా 3 నెలల శిక్ష

జేరామాను, జనవరి 25:— బాబూగంజిలో ఒక కిరాణావర్తకుడు తనవద్ద రూ. 230-12-0 మొత్తమునకు సరిపడిన బిల్లరబ్బుల్ను నిల్వ ఉంచుకొనియుండెను. అతని దుకాణానికి ఒకడు వచ్చి ఒక వస్తువును ఒక అణాకొని, ఆ కిమ్మత్తు చెల్లింపుటకు రూపాయినోటు ఇచ్చి మిగిలిన బిల్లర ఇమ్మంటే తనవద్ద బిల్లరలేదని చెప్పి ఆ రూపాయినోటును నిరాకరించెను. అందుకొరకై ఇండియా రక్షణ నిబంధనలలోని 90 (ఎ) రూలు ప్రకారం, ఆ కిరాణా దుకాణదారు వేయి రూపాయిలు జరిమానా విధింపబడెను. జరిమానా చెల్లింపనిచో 3 మాసములు కఠినశిక్ష అనుభవించవలెనని నిర్ణయింపబడెను.

ప్రొ. భన్సాలీ ఆరోగ్యం

వార్ధా, జనవరి 25:— ప్రొఫెసరు భన్సాలీగారి ఆరోగ్యం ఇంతవరకు బాగానే అభివృద్ధి పొందుచున్నది. కాని మొన్న చలిజ్వరంవచ్చింది. నేడుదయం జ్వరోష్ణముత్గి మామూలు స్థితికివచ్చింది. సివిలుసర్జను, డా. త్రివేదిగార్లు భన్సాలీగారిని పరీక్షించి పూర్తిగా విశ్రాంతి పుచ్చుకొనవలసిన దని సలహా యిచ్చారు.

భన్సాలీగారింక పాలూ, పండ్లరసమూ మాత్రమే ఆహారంగా పుచ్చుకొన్నారు. వారి ఆరోగ్యంబాగా వుంటే రాబోవునెల 10 వ తేదీన అతను గౌ. ఆజాదుగారితోనూ డా. ఖరేగారితోనూ కలసి చిమూరు గ్రామమును దర్శింప వచ్చును. (బ. వి.)

లండనులో భారత స్వాతంత్ర్య దినసభ

లండను, జనవరి 26.— లండనులో స్వరాజ్యహాలులో డాక్టరు ఎస్. బి. వాడ్డెనుగారి అగ్రక్షతక్రింద భారతస్వాతంత్ర్య దినసభజరిగినది. హాలులో భారత జాతీయ పతాకములు విస్తారముగా అమర్చబడెను. సభకు మిక్కిలి హెచ్చు మందివచ్చిరి. వారందరును త్రివర్ణపతాకములను తమ కోట్లకు తగిలించుకొనిరి. మొదట జాతీయగీతములు పాడబడెను. డాక్టరు జగధర సింహగారు స్వాతంత్ర్య ప్రమాణమును సభలో చదివిరి.

కేంబ్రిడ్జి మజిలీసు మాజీ అధ్యక్షుడు శంకరప్రసాద మిత్రగారు యిండియాలో ప్రస్తుత రాజకీయస్థితినిగురించి ఉపన్యసించిరి. యూరపులో యుద్ధము ప్రారంభమైనది మొదలు నేటివరకును జరిగిన విషయముల నన్నిటిని తెలిపిరి. భారతీయులకు విజయముకలిగితీరును. ఇండియాకు సంపూర్ణ స్వాతంత్ర్యము విధిగా లభించును, అనిమిత్రగారనిరి. భారతదేశభాషలలో జాతీయగీతములను పలువురుపాడిరి. అంతటితో సభ ముగిసెను. (మా ప్ర. వి.)

రసాయనములు

కాస్టిక్‌సోడ, కాస్టిక్‌పొటాస్, కోబాల్టు యాసిటేట్, కోబాల్టులెనో లియేట్, కర్పూరపుపాడుము (జపాన్), కార్బన్ బ్లాక్, పెప్పర్ మెంటు తైలము, మెంథాల్ క్రిస్టల్, ప్రశస్తమైన కర్పూరతైలము, కర్పూర తైలమందలి మస్టు, క్రియోసోట్ ఆయిల్, టర్కీ ఎర్రతైలం, యానిమొని ఆక్సైడ్, బొరాక్సు, యాసిడ్ యాసిటిక్ గ్లేసియల్ 99/100%, ఫార్మాల్డిహైడ్, సోడాయొక్క హైడ్రో సల్ఫయిడ్, పొటాష్ ఐయొడైడ్, పొటాష్ క్లోరేట్, ఆర్సెనిక్ చూర్ణము, కాసిక్, సిట్రిక్ యాసిడ్, టార్టారిక్ యాసిడ్, జింక్ ఆక్సయిడ్, సోడియంసైక్లేట్, బోరిక్ యాసిడ్, సలిసిలిక్ యాసిడ్, సోడియం సల్ఫేడ్, సోడాసలిసిల్సు, బేరియం కార్బొనేట్, రెడ్‌లెడ్, కార్బలిక్ యాసిడ్ (గ్రువము, క్రిస్టల్) టిటానియం ఆక్సయిడ్, వైట్‌లెడ్ 99/100%, క్విసైక్ సల్ఫేట్, సైపో సల్ఫేట్, ఎల్లో క్రిస్టల్ పొటాష్, గ్లిసరిన్, ఆల్పెన్, తైమోల్ క్రిస్టల్ మొదలైన అన్నిరకాల రసాయనములకు, "పక్క" మార్కు, "రెండు గొడ్డళ్ళ" మార్కు ఫిజాయిల్‌కు మేము ఇంపోర్టర్లము, స్టాకిస్టులము, డీలర్లము.

SWAIKA CHEMICAL & MINERAL CO., LTD.,
28A, POLLOCK STREET, CALCUTTA.
Phone—Cal. 6171—72 Telegram—"PADLOCK"

ప్రకటన

మద్రాసు కార్పొరేషనుకు సాధారణస్థానములు 40, నిమ్నజాతులకు ప్రత్యేకముగా రిజర్వుచేసిన మూడుస్థానముల డివిజల్ ఎన్నికలు జరుపునియులో 1936 సం॥ ఆగస్టు 11 వ తేదీ ఫోర్టు సెంటు జార్జి గెజిటులో 418 మొదలు 420 వరకుగల షెడ్యూలులో ప్రకటింపబడి దరిమిలా సవరణచేయబడిన సెం. 877 నోటిఫికేషను ననుసరించి రూల్సు యొక్క 1 వ నిబంధనప్రకారము ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, 33 వ డివిజనులోని సాధారణస్థానమునకు ఒక కాన్సిలరు యెన్నిక 1943 సం॥ ఫిబ్రవరి 27 తేదీ, శనివారం ఉదయం గం. 7 ల. సాయంత్రం గం. 6 ల మధ్య (మధ్యాహ్నం గం. 12 ల గం. 1 మధ్య ఒకగంట విరామముతో) ట్రిప్లికేను, వెంకటరంగంపిళ్లై వీధి యందలి కార్పొరేషను బాలుర పాఠశాలలో ఎలక్షను జరుపబడును. అచ్చట ఎన్నికదారుల లిస్టు తీసుకొనబడును.

సదరు డివిజల్ స్థానమునకు అభ్యర్థుల నామినేషనులన్నియు, యీదిగువ ఫారములో, ఎన్నిక జరుపబడుచున్న డివిజనులోని, కనీసము, యిద్దరు ఎన్నికదారులచే సంతకము చేయించి, ఫారమునకు దిగువను అభ్యర్థుని డిక్లరేషను సంతకముచేసి పంపుకొనవలెను. ఆవిధంగా పూర్తిచేయబడిన ఫారము, డిక్లరేషను 1943 సం॥ ఫిబ్రవరి 1, 2 తేదీలలో మధ్యాహ్నం గం. 3, 5 ల మధ్య అభ్యర్థిచే స్వయముగాగాని, లేక నామినేషను వేసేదరులో సంతకము చేసిన యిద్దరు ఎన్నికదారులచేగాని, మద్రాసు కార్పొరేషను కమీషనరుగారికి, రిప్పన్ బిల్డింగులలో వారిఆఫీసునందు దాఖలు చేయబడవలెను. 1943 సం॥ ఫిబ్రవరి 2 వ తేది మంగళవారంనాడు సాయంత్రం గం. 5 ల పైన తీసుకొనబడవు.

నామినేషను వేసేటప్పుడు దాఖలుచేయుకాలమునగాని లేక మునుగాగాని, ప్రతి అభ్యర్థి, నిమ్నజాతికి చెందినవారైనచో, యిరవై అయిదు రూపాయలును, అట్టిజాతికి చెందనివారయినచో నూరురూపాయలును, ఆనాటి మార్కెటురేటుకు సరిగా రొకముగాని, గవర్నమెంటు ప్రామిసరీనోట్లుగాని కమీషనరుగారివద్ద డిపాజిట్టు చేయవలెను లేక చేయించవలెను. అట్టి డిపాజిట్టు చెల్లించనిదే యేఅభ్యర్థియు క్రమముగా నామినేటు చేయబడినట్లు పరిగణింపబడదు.

మద్రాసు కార్పొరేషను

.....వ తేదీన.....డివిజనులోని సాధారణస్థానమునకు జరుగనున్న ఎన్నిక.

ఈ దిగువ సంతకముచేసిన, మేము పైన తెలిపిన డివిజనులో అర్హతగల ఎన్నికదారులమైనందున యీదిగువ తెలిసినవారిని పై ఎన్నికకు అభ్యర్థిగా నామినేటు చేయుచున్నాము.

పూర్తి పేరు.	తండ్రి, భర్త లేక కార్నవాన్ యొక్క పేరు.	నివాసస్థలము.	వృత్తి.

తేదీ.

(సంతకము).

ఈ దిగువ సంతకముచేసిన నేను, నాకు తెలిసినంతవరకు, ఎన్నికకు అర్హుడనని యును, సదరు ఎన్నికకు అభ్యర్థిగా నిలబడుటకు అంగీకరించుచున్నానని యును డిక్లేరు చేయుచున్నాను.

(సంతకము).

.....

మద్రాసు కార్పొరేషను, రిప్పన్ బిల్డింగ్సు, మద్రాసు 22—1—1943.

బి. పుల్లారెడ్డి, కమీషనరు.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.

MADE IN ENGLAND



'ఆస్ప్రో'
'సీల్‌టైట్' ప్యాక్‌ను

ఇండియాలోని కోట్లకొలది ప్రజలు ప్రశంసించుచున్నారు

అదునికకాలపు బ్రహ్మాండమయిన వైద్య పరిశోధన ప్రతి కుటుంబమునకును ఎట్లు ఉపయోగపడును.

"ఆస్ప్రో" నిరపాయకరమయినట్టియు, శీఘ్రముగా గుణమునిచ్చునట్టియు: ఔషధమని ఇండియా అంతటను ప్రశంసింపబడినది. ఇది హృదయమునకుగాని కడుపునకుగాని హానిచేయదు. "ఆస్ప్రో" ఆరోగ్యకరమయిన "సీల్‌టైట్" ప్యాక్‌లో విడివిడి అరలలో ప్యాక్‌చేయబడినది. "ఆస్ప్రో" యొక్క "సీల్‌టైట్" ప్యాక్ దానికి చెమ్మ, తడి తగలకుండచేయును; అందువల్లన మీరు ప్యాకెటు చించువరకు అందులోని ఔషధగుణము పూర్తిగా అట్లే నిలిచియుండును. విడిగావున్న బిళ్ళలలో ఔషధగుణముపోయి మీ దేహతత్వమునకు అపాయము కలిగించవచ్చును. "సీల్‌టైట్" ప్యాక్‌లో ప్యాక్ చేయబడిన "ఆస్ప్రో" బిళ్ళలు మీకు తాజాగా శుద్ధముగాచేరును; అవి తయారగునప్పుడు యెక్కడనుకూడ చేతితో తాకబడవు. వ్యాధి నివారణలో ఉత్తమమయినట్టియు, జ్వరమును తగ్గించునట్టియు, నొప్పిని నిలుపగలశక్తి సదా కలిగినట్టియు 3 బిళ్ళలు మీకు 1 అణాకు లభించును.

ఆస్ప్రో మలేరియా జ్వరమును రూపుమాపును; పోట్లను నొప్పులను శీఘ్రముగా నిలిపివేయును.

2 బిళ్ళలు మలేరియాను పోగొట్టును.
2 బిళ్ళలు తలనొప్పులను 5 నిమిషములలో నివారించును.
2 బిళ్ళలు జ్వరమును 10 నిమిషములలో తగ్గించును.
2 బిళ్ళలు వండ్లపోటును పార్శ్వపునొప్పిని తక్షణము ఆపును.
2 బిళ్ళలు నరములనొప్పిని అప్పుడే పోగొట్టును.
2 బిళ్ళలు మీకు హాయిఅయిన నిద్రనొసగును
2 బిళ్ళలు స్త్రీల జురుకులలను నివారించును.
2 బిళ్ళలను పుక్కిలించిన, గొంతునొప్పులను మాయముచేయును.
2-3 బిళ్ళలు పడిసెమునుగాని, ఇన్‌ఫ్లుయెంజానుగాని హతమార్చును.
2-4 బిళ్ళలు కీళ్లనొప్పులను, నరములమంటలను, కీళ్ళమంటలను పోగొట్టును.
అన్నిచోట్లను అమ్ముబడును.

వెల—3 బిళ్ళలు అ 1. 30 బిళ్ళలు అ 10.

గొంతునొప్పులకు "ఆస్ప్రో"ను గండూషముగా తీసుకొనుడు.

మోతాదులు: 1 బిళ్ళ 6 యేండ్లు పైబడ్డపిల్లలకు. ½ బిళ్ళ 3 మొదలు 6 ఏండ్లలోపు పిల్లలకు. నిద్రిద్దకూడ "ఆస్ప్రో"ను నిర్భయముగా సేవించవచ్చును.

డిస్ట్రిబ్యూటర్సు:—జె యల్ మారినన్, సన్ అండ్ జాన్స్ (ఇండియా) లిమిటెడ్.
పో. బా. 258, బొంబాయి—పోను 30958 (బ్రాంచి ఆఫీసులున్ను) B 110-TG

'ఆస్ప్రో' గుండెకుగాని కడుపుకుగాని హానిచేయదు